# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 15 ఫిబ్రవరి 2025 : పేజీలు 8


## సిఎం సహాయనిధి పేదలకు వరం

**-బాధ్యుల ఇంటి వద్దకే వెళ్లి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి**



**పుల్లంపేట,మేజర్ న్యూస్:** పుల్లంపేట మండలం టి.కమ్మపల్లి గ్రామానికి చెందిన నేలపాటి సాంబయ్య కూతురు తీక్షిత పేరున 80,000 రూపాయలు సీ.ఎం.రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన చెక్కును నేలపాటి సాంబయ్య ఇంటికి స్వయంగా వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, మరియు మిగతా 2లో

## యాసిడ్ దాడికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

**- యాసిడ్ దాడికి గురైన యువతికి అన్ని సదుపాయాలు కల్పిస్తాం**

**- బాధితురాలి తల్లిదండ్రులకు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్ బాబు, శ్రీరామ్ చినబాబుల పరామర్శ**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** గుర్రంకొండ మండలం,ప్యారంపల్లి గ్రామానికి చెందిన గౌతమి అనే మహిళపై యాసిడ్ దాడికి పాల్పడిన గణేష్ అనే యువకుడిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి యాసిడ్ దాడికి గురైన యువతిని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు,తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి జయచంద్రారెడ్డి,జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడులతో కలిసి మంత్రి మదనపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బాధితురాలని,వారి తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మిగతా 2లో

## కోవర్టులారా... ఖబర్దార్

- -అసలైన టిడిపి నాయకునికే మా మద్దతు
- -అవకాశవాదులతో టీడీపీ కి ముప్పు
- -వలస పక్షులు సీజన్ అయిపోగానే వెళ్లిపోతాయి
- -మాకు కావలసింది పనిచేసే నాయకుడు
- -ప్రతి పక్షాల చేతిలో పావులుగా ఉన్న వారు కాదు
- -కార్యకర్తలు అసత్య ప్రచారాల నమ్మవద్దు
- -అవినీతి సొమ్ము దాచుకునేందుకే అసత్య ప్రచారాలు
- -ఎట్టి పరిస్థితుల్లోనూ టిడిపిని కాపాడుకుందాం



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** కోవర్ట్ నాయకుల్లారా ఖబర్దార్ అంటూ తెలుగు తమ్ముళ్లు శుక్రవారం రాజంపేట సాక్షిగా హెచ్చరికలు పంపారు. శుక్రవారం రాజంపేట రూరల్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలైన టిడిపి నాయకులకే మా మద్దతు ఉంటుందని, వైకాపా ప్రభుత్వంలో అవినీతి సొమ్ము బాగా సంపాదించి, ఎక్కడ కూటమి ప్రభుత్వంలో ఇబ్బంది పడతామని అసత్య ప్రచారాలతో కార్యకర్తలు ఇబ్బందులు పెడుతున్నారనీ,పనిచేసే నాయకునికి పగ్గాల అప్పగిస్తే కార్యకర్తలకు మేలు జరుగుతుందనీ, అవకాశం కోసం వచ్చేవారు సీజన్ ముగియగానే తిరిగి సొంత గూటికి వెళ్ళిపోతారని, మాకు కావాల్సింది పనిచేసే నాయకుడు కానీ ప్రతిపక్షాల చేతుల్లో కీలుబొమ్మలాంటి నాయకులు కాదని రాజంపేట నియోజకవర్గ టిడిపి నాయకులు అధిష్టానాన్ని కోరారు. రాష్ట్రమంతా కూటమి ప్రభావం ఉన్న ఇక్కడ పరిచయం లేని నాయకులను బరిలో దింపడంతో ఓటమిపాలయ్యామని, ఎలక్షన్ల ముందు లేదా అవసరాల కోసం ఇతర పార్టీల నుంచి వచ్చే నాయకుల వల్ల తెలుగుదేశం పార్టీకి గాని, కార్యకర్తలకు కానీ ఎటువంటి ఉపయోగం ఉండదని, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి, కార్యకర్తల సంక్షేమానికి ఎల్లవేళలా అండగా ఉండే నాయకులకు అధిష్టానం అవకాశం ఇస్తే రాజంపేటలో పసుపు జెండా ఎగరవేసేందుకు ప్రతి నాయకుడు కార్యకర్త సిద్ధంగా ఉన్నారని, ఆ విధంగా ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకునికి ఇన్చార్జ్ మిగతా 2లో

## ప్రజా సమస్యలు పరిష్కారమే ప్రజా దర్బార్

**-ప్రభుత్వ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందాలి**

**-ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుదని శుక్రవారం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి నివాసంలో ప్రజా దర్బార్ నిర్వహించగా ఉదయం నుంచి ప్రజల సమస్యలను తెలుసుకుని అక్కడిక్కడే కొన్ని సమస్యలను ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అందాలని, ఇంకాను అర్హత కలిగి ఉండి పథకాలు అందని మిగతా 2లో





## చమర్తి ఆధ్వర్యంలో అభివృద్ధి బాటలు

**-రాజంపేట నియోజకవర్గంలో వేగంగా గ్రామాల అభివృద్ధి,,,,**

**-సీ.సీ రోడ్లకు భూమి పూజ -అడుగడుగునా బ్రహ్మరథం,,,,**

**- చమర్తికీ ఘన స్వాగతం పలికిన నాయకులు,గ్రామ ప్రజలు**

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని,ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం రాజంపేట మండల పరిధిలోని వరదయ్య గారి పల్లె,మదన గోపాలపురం గ్రామపంచాయతీ నందు పర్యటిస్తూ ముందుగా సి.సి రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సారధ్యంలోని మొట్టమొదటి ప్రభుత్వం దారి అభివృద్ధికి రహదారి అని, మిగతా 2లో

## ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**

**కడప,మేజర్న్యూస్:** జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సజావుగా, ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.. డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప నగర కమీషనర్ మనోజ్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం కోర్సులకు సంబంధించి మార్చి 1వ తేదీ నుండి మార్చి 20వ తేదీ వరకు పబ్లిక్ థియరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా తేదీల్లో మిగతా 2లో






## 24, 25న సమ్మెకు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్

**రాజంపేట,మేజర్ న్యూస్:** శుక్రవారం సాయంత్రం రాజంపేట స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ వద్ద బ్యాంక్ యూనియన్ ఆధ్వర్యంలో మా మార్చ్ 24, 25 స్ట్రైక్ చేస్తున్నట్టు బ్యాంక్ యూనియన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్.... లాంగ్ లివ్,అధికారుల వర్కమెన్ ఐక్యత .... జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.అన్ని కేడర్‌లలో తగిన రిక్రూట్‌మెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే 5 రోజుల బ్యాంకింగ్ అమలుకు వారు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.వారు డిమాండ్ చేస్తున్న డి ఎఫ్ ఎస్ యొక్క యాంటీ ఎంప్లాయీ డైరెక్టివ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలిపారు.బ్యాంకు ద్వారా పెర్క్విసైట్ పన్నును స్వీకరించాలని డిమాండ్ చేశారు.తాత్కాలిక ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయాలని అలాగే, ఐబీఏతో అవశేష సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.సెంట్రల్‌తో సమానంగా గ్రాట్యుటీని మెరుగుపరచాలని అన్నారు.ఐడీబీఐ ప్రైవేటీకరణ వారు వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను బ్యాంకులలో పర్మినెంట్ ఉద్యోగాలు చేయాలని వారు తెలిపారు. అలాగే బ్యాంకు సిబ్బందిపై దాడులను వ్యతిరేకిస్తున్నట్లు వారు తెలిపారు.

## చైల్డ్ స్క్రీనింగ్ ప్రోగ్రాంలో ఎమ్మెల్యే , ముక్కా వరలక్ష్మీ



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్:** స్థానిక నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం ముక్కావారి పల్లి జడ్పీ హైస్కూల్ నందు స్కూల్ చైల్డ్ స్క్రీనింగ్ ప్రోగ్రాంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, టీడీపీ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సౌజన్యంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని స్కూళ్లలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందని అన్నారు. చదువుకుంటున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దానికి తగినట్టు కంటి అద్దాలు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలొ ఉపాధ్యాయులు, వైద్యులు, విద్యార్థులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**రామాపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బండపల్లి క్రాస్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భర్త మృతిచెందగా భార్యకు తీవ్ర గాయాలు అయినట్లు ఎస్సై వెంకట్ సుధాకర్ రెడ్డి తెలిపారు మండలంలోని కుమ్మర పల్లె కు చెందిన దగ్గుపాటి పెద్ద రెడ్డయ్య(67) తన భార్య లక్ష్మీ నరసమ్మతో కలిసి%ూా39=దీ%5673 నెంబర్ గల స్కూటీ లో గురువారం బండపల్లి నుండి నడిగడ్డ పల్లి కు వెళ్లేందుకు 40వ జాతీయ రహదారి బండపల్లి వద్ద క్రాస్ అవుతుండగా%ూా40ూాం%0266 నెంబర్ గల కారు రాయచోటి వైపు నుండికడప వైపు వెళుతూ స్కూటీని ఢీకొట్టడంతో భార్యాభర్తలు తీవ్ర గాయాలు పాలయ్యారు సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన భార్య భర్తలను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ భర్త పెద్ద రెడ్డయ్య మృతి చెందాడు భార్య లక్ష్మీనరసమ్మకు రెండు చేతులు విరిగి కుడికాలు విరిగి తీవ్ర గాయాల పాలయింది మెరుగైన చికిత్స కోసం ఆమెను తిరుపతికి తరలించారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## సిఎం సహాయనిధి పేదలకు వరం

**(మొదటి పేజీ తరువాయి)** రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి, సతీమణి ముక్కా వరలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపేదలకు ఎప్పుడు అండగా మన అందరి కూటమి ప్రభుత్వం ఉంటుంది అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల అభివృద్ధికి,సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లొ పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల సాయి గిరీష్ రెడ్డి, సాయి రాహుల్ రెడ్డి, పోలినేని సుబ్బరాయుడు నాయుడు, కావుటూరు శ్రీరాములు నాయుడు, పోలు ప్రేమ కుమార్, సింగమాల రెడ్డయ్యరెడ్డి, ఎన్.డి.ఏ కుటమి నాయుకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమే ప్రజా దర్బార్



**(మొదటి పేజీ తరువాయి)** వారు మా దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టి వారి ఇంటి ముంగిటకు పథకాలు అందిస్తామని, ప్రజలకు ఏ సమస్య తలెత్తిన తన ఇంటి తలుపు తట్టి ఎప్పుడైనా కలవచ్చునని ప్రజలకు సేవ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, తన ఇంటి వద్దకు వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రతి ఒక్కరిని పేరుపేరునా పిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పులివెందుల నియోజకవర్గం ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వదిలిపెట్టే ప్రసక్తే లేదు

**(మొదటి పేజీ తరువాయి)**రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గుర్రంకొండ మండలం,ప్యారంపల్లెకు చెందిన గౌతమి అనే యువతి డిగ్రీపూర్తి చేసుకొని బ్యూటిషన్ పనిచేసుకుంటూ ఉండేదన్నారు.ఈమెపై గణేష్ అనే వ్యక్తి యాసిడ్ దాడికి పాల్పడం జరిగిందని యాసిడ్ దాడికి పాల్పడిన వ్యక్తిని కేవలం 15 నిమిషాల లోనే అదుపులోకి తీసుకుని నిందితుడిని రిమాండుకు పంపేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.మహిళలపై యాసిడ్ దాడులకు పాల్పడే వ్యక్తులను సహించేది లేదని అలాంటి వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు.ఇలాంటి సంఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా ఉండేందుకు మహిళలు ముందస్తు జాగ్రత్తగా పోలీసులను ఆశ్రయించాలన్నారు.యాసిడ్ దాడికి గురైన మహిళను మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి నుంచి బెంగళూరుకు తరలించి అక్కడ మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యాసిడ్ బాధితురాలు ఆరోగ్యం గురించి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఫోన్ చేసి బాధితురాలి వివరాలు అడిగి తెలుసుకున్నారు.యాసిడ్ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని బాధితురాలు పూర్తిగా కోరుకునేంత వరకు ప్రభుత్వం తరపున అన్నిసహకారాలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి నారా లోకేష్ తెలిపారన్నారు.ఈ కార్యక్రమం లో సిఐలు,ఎస్ఐలు,టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా నిర్వహించాలి

**(మొదటి పేజీ తరువాయి)**ఉదయం 9 నుండి 12 వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 64 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందన్నారు. అన్ని ప్రయివేటు కళాశాలలను సెన్సిటీవ్ కేంద్రాలుగా గుర్తించి.. ఆయా కేంద్రాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలను అమర్చడం జరుగుతుందన్నారు. ఆయా కేంద్రాల వద్ద గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయాలనీ పోలీస్, రెవిన్యూ అధికారులకు సూచించారు. సమావేశంలో అధికారులు పరీక్షల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోవర్టులారా ఖబర్దార్

**(మొదటి పేజీ తరువాయి)**అవకాశం ఇచ్చి కార్యకర్తలకు నాయకులకు అధిష్టానం మంచి చేసేలా చర్యలు చేపట్టాలని వారి కోరారు. ఇప్పటికే అధికారంలోకి వచ్చి కూడా రాజంపేట టిడిపిలో కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అయితే రాజంపేట పార్లమెంట్ క్యాంపు కార్యాలయం ప్రజలకు అండగా ఉంటూ పార్లమెంట్ అధ్యక్షుని స్థానంలో కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ కొంతలో కొంత నాయకులకు కార్యకర్తలకు భరోసా లభిస్తుందని, అయితే అధిష్టానం తొందరగా నిర్ణయం తీసుకొని తెలుగుదేశం పార్టీకి నమ్మకస్తుడైన నాయకునికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తే ప్రతి నాయకుడు కార్యకర్త కష్టపడి పనిచేసి రాబోయే ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరవేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తారని వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గన్నే సబ్బనరసయ్య నాయుడు, భానుగోపాల్ రాజు, మోహన్ రెడ్డి, జంగం శెట్టి సుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,సిద్ధవటం క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు,నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, మట్లీ సర్పంచ్ నాగార్జున చారి,సీనియర్ నాయకులు ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, ముస్లిం మైనారిటీ మండల ప్రధాన కార్యదర్శి ఎస్కే కరీమ్, తదితరులు పాల్గొన్నారు.

## చమర్తి ఆధ్వర్యంలో అభివృద్ధి బాటలు

**(మొదటి పేజీ తరువాయి)**ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తూ భవిష్యత్తులో పట్టణాలతో గ్రామీణ ప్రాంతాలు పోటీపడేలా అభివృద్ధి పనులు చేపడతామని ఆయన తెలియజేశారు. అంతకుముందు గ్రామంలో పర్యటించిన ఆయనకు రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ, బ్యాండ్ వాయిద్యాల మధ్య అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చమర్తి సురేష్ రాజు, పట్టణ అధ్యక్షులుదగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,వీరబల్లి మండల అధ్యక్షులు భానుగోపాల్ రాజు, మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు,కమ్మ సంఘం అధ్యక్షులు శివ నారాయణ చౌదరి,కౌన్సిలర్స్ చంద్రమౌలి,రాజేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,సీనియర్ నాయకులు ములుగూరి సుబ్రమణ్యం నాయుడు, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయ దేవి,సిద్ధవటం మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, సిద్ధవటం క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు, నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శి అబూబకర్,ముస్లిం మండల ప్రధాన కార్యదర్శి ఎస్కే కరీమ్,పట్టణ క్లస్టర్ ఇంచార్జి కొల్లి రెడ్డయ్య నాయుడు,మట్లి సర్పంచ్ నాగార్జున ఆచారి,మాజీ మండల అధ్యక్షులు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,టిడిపి సీనియర్ నాయకులు కామినేని కేసి నాయుడు, వరదయ్య గారి పల్లె సర్పంచ్ హరి, పట్టణ యువనాయకులు సురేంద్ర యాదవ్,తేజల ఆనంద్,మాజీ సర్పంచ్ సతీష్ నాయుడు,ఎంపీటీసీ నాగార్జున,కామినేని రెడ్డయ్య నాయుడు, పాలేటి చంద్రయ్య నాయుడు, బొడ్డు వెంకటరమణ వైదివాకర్, కామినేని బాలాజీ నాయుడు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.









# ఆక్రమణ దారుల నుంచి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోండి

– అర్హులైన నిరుపేద ఎస్సీ కులాల వారికి రెండు ఎకరాల చొప్పున ఇవ్వాలి – మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నారాయణ డిమాండ్



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా, పీలేరు మండలం, దొడ్డిపల్లి గ్రామం సర్వే నెం.470/1లో విస్తీర్ణం ఎ.28.72 సెంట్లు ప్రభుత్వ భూమి కలదు. సదరు గ్రామం బండమీదమాలపల్లి (దళితవాడ)లో భూమి లేని దళితులు తరతరాలుగా కూలీ పనులపైనే ఆధారపడిన దళిత వ్యవసాయ కూలీలు, గ్రామములో కేవలం వ్యవసాయ కూలీ పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నటువంటి నిరుపేద మహిళలు వున్నారు. వీరికి పై సర్వే నెంబరు 470/1లో తరముకట్టని గయాలి భూమిని సర్వే చేసి ఒక కుటుంబానికి ఎ.2.50 సెంట్లుగా దళిత పేదలకుపట్టాలు ఇవ్వవలసినదిగా మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నారాయణ తహసీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. పైన కనపరచిన సర్వే నెం. 470/1బి, ఖాతా నెం. 792, సర్వే నెం. 470/4, ఖాతా నెం.831 స్థితి మంతులు పేరుతో, బినామీల పేరుతో వున్నవి. పైన కనపరచిన సర్వే నెంబరులో ఎ.3.00 సెంట్లు భూమి అన్యాక్రాంతం చేసి వెంచెర్స్ వేసినారు. కావున పై సర్వే నెంబర్లను, ఖాతా నెంబర్లను రద్దు చేసి భూమి లేని నిరుపేదలకు ఎ.28.72సెంట్లు భూమికి హద్దులు కొలతలు వేసి నిరుపేదలకు ఎ.3.00సెట్లు భూమి పట్టాలు ఇవ్వవలసినదిగా గుర్రం నారాయణ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆక్రమణ దారులపై శాంతియుత పోరాటాలకు సిద్ధపడతామని గుర్రం నారాయణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఐక్యవేదిక రాయలసీమ కన్వీనర్ చీకటిపల్లి రామాంజులు, జిల్లా అధ్యక్షులు నక్క వెంకటరమణ, జిల్లా కార్యదర్శి మద్దెల రమేష్, నాయకులు గుర్రం లోకనాదం, గుర్రం రామకృష్ణ, గుర్రంసురేంద్ర,శివ,రామచంద్రయ్య, పల్లం నారాయణ, డి.రమణ, సి.రవి తదితరులు పాల్గొన్నారు

# సచివాలయాల ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించండి

– సీఎం చంద్రబాబుకి ఎంప్లాయిస్ సమాఖ్య నాయకుల వినతి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** గ్రామ,వార్డ్ సచివాలయం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గ్రామ,వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజ మాట్లాడుతూ సచివాలయం ఉద్యోగులకు హేతుబద్దీకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని, అయితే సచివాలయం ఉద్యోగులకు చాలా సమస్యలు ఉన్నాయని,వాటిని పరిష్కరించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రొబేషన్ సమయంలో ఉన్న మూడు సంవత్సరాలకు 3 నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని తెలియ చేశామన్నారు. సచివాలయం ఉద్యోగులందరికీ జాబ్ చార్ట్ ప్రకటించాలన్నారు. అందరకి ప్రమోషన్ ఛానల్ కల్పించాలని కోరినట్లు తెలిపారు. సచివాలయం ఉద్యోగులలో చాలామంది ఉన్నత విద్యావంతులు ఉన్నారని,కావున వారికి అర్హతకు తగినట్లు వారి మాతృశాఖలలో నియమించాలని విజ్ఞప్తి చేశామన్నారు. సచివాలయంలో పనిచేసే అన్ని డిపార్ట్మెంట్ల వారీగా సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కారం చేయాలనికోరినట్లుతెలిపారు. కొన్నిజిల్లాల్లో కొంత మంది అధికారులు సచివాలయం ఉద్యోగు లకు జీతాలు పెట్టడంలో,సెలవులుఇవ్వడంలో ఇబ్బంది పెడుతున్నారన్నారు. పైసమస్యలపై ముఖ్య మంత్రి



సానుకూలంగా స్పందించిన న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇందులోభాగంగాగ్రామ,వార్డ్‌సచివాల యం ఎంప్లాయిస్ సమాఖ్య నూతన క్యాలెండర్ –2025 సీఎం చేతఆవిష్కరించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నపూర్ణ ఆచారి పాల్గొన్నారు.

# మదనపల్లె యూత్ కరాటే క్లబ్ విద్యార్థుల మరో ఘనత

– అంతర్జాతీయస్థాయి పోటీలలో ప్రథమ,ద్వితీయ స్థానాలు కైవసం




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** కోట్ల విజయ భాస్కర్ ఇండోర్ స్టేడియం యూసఫ్ గూడలో జరిగిన వరల్డ్ నకాయమ షోటోకన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి ఆన్‌లైన్ కరాటే పోటీలలో మదనపల్లె యూత్ కరాటే క్లబ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎస్.మొహమ్మద్ ఐమాన్ 40 కేజీల కటా విభాగంలో ప్రథమస్థానం,పి.చారుకేష్ రాయల్ 35 కేజీల కటా విభాగంలో ప్రథమ స్థానం, ఎస్. షాజియా 25 కేజీల కటా విభాగంలో ప్రథమ స్థానం,డి.హేమాన్ష్ 20 కేజీల కటా విభాగంలో ప్రథమ స్థానం సాధించారు. పి.ప్రజ్వల్ రాయల్ 25 కేజీల కాటా విభాగంలో తృతీయ స్థానం,బి.తేజస్విని 35 కేజీల కాటా విభాగంలో తృతీయస్థానం, పి.యాకూబ్ 35 కేజీల కాటా విభాగంలో తృతీయ స్థానం, డి.ఆర్.ఉదయ్ కృష్ణ 20 కేజీల కాటా విభాగంలో తృతీయ స్థానం సాధించి యూత్ కరాటే క్లబ్ తరుపున అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా యూత్ కరాటే క్లబ్ వ్యవస్థాపకులు కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా కరాటే విద్య ను నేర్చుకోవాలని సూచించారు. కరాటే ద్వారా మహిళలకు అత్యవసర పరిస్థితులలో ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగకరంగా వుంటుం దన్నారు. విద్యా ర్థులు చదువుతోపాటు,ఆటపాటలో కూడా రాణిం చాలని, తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నవయసు నుంచే కరాటే శిక్షణ ఇప్పించడం ద్వారా పిల్లలకు ఆరోగ్యం, ఆత్మరక్షణ,ఆత్మస్తైర్యం,ఆత్మవిశ్వాసం,శారీరక ధృఢత్వం ముఖ్యంగా ఏకాగ్రత,క్రమశిక్షణ అల వడుతుందని,తద్వారా విద్యార్థులు విద్యలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని వివరించారు. మదనపల్లె యూత్ కరాటే క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏ.ఆర్. సురేష్,కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పలువురు పట్టణ ప్రముఖులు,కరాటే విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

# మలేరియా అధికారిని ఆకస్మిక తనిఖీ




**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** కడప జిల్లా కేంద్రం మలేరియా అధికారిని మనోరమ గురువారం ఒంటిమిట్ట ,సిద్ధవటం కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా మలేరియా వ్యాధిగ్రస్తులపై అవగాహన సూచనలు కల్పించడం జరిగింది. మలేరియా వ్యాధిగ్రస్తుల పరిశీలనలో ఒంటిమిట్ట 25 మంది, మాధవరం 8 మంది, అట్లూరులో 3 మలేరియా వ్యాధితో బాధపడుతున్నట్లుగా తెలిందన్నారు. సిద్ధవటం సబ్ యూనిట్ పరిధిలో 38 మంది ఈ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిపారు. అత్యంత ప్రధానంగా మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి తెలియజేశారు. మలేరియా అధికారిని ఆధ్వర్యంలో 38 మంది వ్యాధిగ్రస్తులకు ఎండిఎన్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారిని మాట్లాడుతూ ఒక క్యూలక్స్ పరాన జీవుల వలన కలిగే వ్యాధి మలేరియా అని ఈ వ్యాధి వల్ల కాళ్లకు వాపు వస్తుందన్నారు. కాళ్లను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. లేకపోతే ఇన్ఫెక్షన్ వస్తుందని గోరువెచ్చని నీటిలో రోజుకు రెండు లేక మూడు సార్లు శుభ్రం చేసుకోవాలన్నారు. మెత్తటి గుడ్డతో తుడుచుకోవాలని లేకపోతే ఫంగస్ ఇన్ఫెక్షన్ వస్తుందని కాళ్లు పగుళ్లు బారినట్లయితే కొబ్బరి నూనెతో మసాజ్ చేసుకోవాలన్నారు. దోమల వల్ల కూడా ఈ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఇంటిలోని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం ఒంటిమిట్ట గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని సిబ్బంది నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్‌హేమలత,శివకుమార్, నాగ రాజు రావు,వైద్యశాలసూపర్వైజర్‌భాష, సుబ్బరాయు డు, జ్యోతి కళ ,ఉమాదేవి, నాగభూషణమ్మ, విజయలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.



# ప్రజల సౌకర్యార్థం పట్టణంలో మరుగుదొడ్ల నిర్మాణం

– భూమిపూజ చేసిన నగర పంచాయతీ కమిషనర్ జి.వి.పల్లవి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ జీవి పల్లవి,తహసీల్దార్ మహమ్మద్ అజారుద్దీన్,పోలీసుమున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణ నడిబొడ్డున ప్రభుత్వ స్థలంలో మరుగుదొడ్ల నిర్మాణాలను అధికారులు చేపట్టారు. గత మూడు రోజులుగా ఈ భూమి మాదేనంటూ అధికారులపై దౌర్జన్యం చేస్తున్న కబ్జాదారులపై బుధవారం బి.కొత్తకోట పట్టణంలో సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ హెచ్చరికలు జారీ చేసిన సంగతి విధితమే. పట్టణంలో వివిధ చోట్ల మున్సిపల్,రెవిన్యూకి సంబంధించిన ఆస్తులపై త్వరలో అధికార యంత్రాంగం కొరడా ఝులిపించనున్నారు. ఆక్రమదారులు, కబ్జాదారులు ఎంతమంది వచ్చినా తగ్గేదెలేదంటూ స్వయంగా పనులను ప్రారంభించి పర్యవేక్షిస్తున్నారు కమిషనర్ జి.వి.పల్లవి. దీంతో కమిషనరుపై పట్టణ ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల జోలికి వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులను,భూములను కాపాడుకోవడం తమ బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు.

# నేడే తంబళ్లపల్లె మండలం మీట్



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండల సర్వసభ్య సమావేశం శనివారం జరగనున్నట్లు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి తెలిపారు. గతంలో వాయిదా పడుతూ వస్తున్న మండల మీట్ తో మండలంలో జరగాల్సిన అభివృద్ధి కుంటు పడటం పై స్పందించిన ఎంపీడిఓ అధికార పార్టీ నాయకులు, మండల ఎంపీటీసీలతో చర్చలు జరిపి ప్రజా సంక్షేమం కోసం వచ్చిన అభివృద్ధి నిధులు గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేయడానికి ఒప్పించారు. శనివారం జరిగే మండల మీట్ లో సభ్యులు ప్రోటోకాల్ పాటించాలని ఇందులో అధికార పార్టీకి చెందిన ఆరు మంది సభ్యులు తోబాటుకో ఆప్షన్ మెంబర్, ఒరిజినల్ ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులకు మాత్రమేఅనుమతి ఉంటుందని తెలిపారు. మండల సర్వసభ్య సమావేశం ప్రజా సంక్షేమం కోసం సాఫీగా జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలనికోరారు. సమావేశం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాఎస్సైలోకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

# వాటర్ షెడ్ పనులు ఆదర్శవంతంగా ఉన్నాయి

జిల్లా పీడి. వెంకటరత్నం

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో వాటర్ షెడ్ల లో నిర్మించిన పలు రకాల నీటి నిలువ పనులు ఆదర్శవంతంగా ఉన్నాయని అన్నమయ్య జిల్లా వాటర్షెడ్ పీడి మునిరత్నం ప్రశంసించారు. గురువారం సాయంత్రం ఆయన ఏపీ డి లక్ష్మీ నరసయ్య, జేఈ పవన్ కుమార్ లతో కలిసి మండలంలోని కుక్క రాజు పల్లి, రేణుమాకులపల్లి వాటర్ షెడ్లలో నిర్మించిన ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, గల్లీ చెక్కులు, చెక్ డ్యాములు పలు నీటి నిలువ పనులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ప్రతి నీటి బొట్టును ఒడిసి పడితే భూగర్భ జలాలు పెంపొంది రైతుల వ్యవసాయ బోర్లు, తాగునీటి వనరులు నీటితో కళకళలాడి పాడి పంటలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం, సంరక్షణపై చొరవ చూపాలని సూచించారు. వాటర్ షెడ్ల నిర్మాణాలలో రైతుల భాగస్వామ్యం ముఖ్యమని నేటి భావితరాలు సైతం భూగర్భ జలాల పెంపు పై స్ఫూర్తి పొంది ఆదర్శంగా నిలవాలని సూచించారు. రైతులు అధికారులకు పూర్తి సహకారం అందించి భవిష్యత్తులో నీటి సమస్య ను అధిగమించాలన్నారు. ఆయన వెంట టిఓ హిమబిందు, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రశేఖర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.





# విశ్వంలో స్టాడ్ ప్రోగ్రామింగుపై ముగిసిన వర్క్ షాప్

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు సమీపంలో గల విశ్వం ఇంజినీరింగ్ కళా శాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "స్ట్రక్చరల్ అనాలిసిస్, క్రియేషన్ డిజైన్" అనే అంశంపై స్టాడ్ ప్రోగ్రామింగ్ ఉపయోగిస్తూ గురు,శుక్రవారాల్లో రెండు రోజుల ప్రత్యేక వర్క్ షాప్ నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐ.క్యూ.ఎస్ కు చెందిన ఇండస్ట్రీ ట్రైనర్ బి.రాము హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ఉన్న వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.నిర్మాణ ఇంజినీరింగులో స్టాడ్ ప్రోగ్రామింగ్ వినియోగంపై లోతైన అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం దోహదపడు తుందని,స్టాడ్ అనేది ఆధునిక నిర్మాణ ప్రణాళిక విశ్లేషణ కోసం ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా ఉపయోగించే సాఫ్ట్‌వేర్ అని ఆయన తెలిపారు.ఈ వర్క్‌షాప్‌లో సివిల్ హెచ్‌ఓడి డా. ఎస్.రిహానా కోఆర్డినేటర్ నితిన్ కీర్తి, విద్యా ర్థులకు హాండ్స్-ఆన్ ట్రైనింగ్ అందించారు. ప్రాక్టికల్ సెషన్ల ద్వారా విద్యార్థులకు నిర్మాణ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన మౌలిక సూత్రాలు,సాఫ్ట్‌వేర్ టెక్నిక్స్ నేర్పించారు. విశ్వం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యశాలలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, స్టాడ్ ప్రోగ్రామింగ్ ద్వారా భవిష్యత్తులో మంచి అవకాశాలను అందించగలదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఎల్.తిమ్మయ్య, సివిల్ హెచ్‌ఓడి డా.ఎస్. రిహానా అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నలవీర గంగాభవాని జాతరకు హాజరైన వైసీపీ ప్రముఖులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మండలం,సిటిఎం నందు వెలసిన నలవీర గంగా భవాని అమ్మవారి జాతరకు తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి,మదనపల్లి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సిటిఎం జాతర ప్రసిద్ధిగాం చిందన్నారు.ఇక్కడ వెలసిన నల్లవీర గంగాభవాని భక్తులకు కొంగుబంగారంగా ప్రఖ్యాతి గడించార న్నారు.అమ్మవారి చల్లని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిటిఎం సర్పంచ్ ఆనంద పార్థసా రథి, సిటిఎం క్రాస్ సర్పంచ్ బండపల్లి వెంకట రమణ,మున్సిపల్ వైస్ ఛైర్మన్ జింక చలపతి,మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా,మదనపల్లి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి,ఐటి విభాగం అధ్యక్షుడు తిలక్, ప్రచార కమిటీ అధ్యక్షుడు నాగరాజ,మున్సిపల్ కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లె మహేష్ బబు పెద్దసంఖ్యలో వైఎస్ఆర్సిపి శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నలవీరగంగ భవానీ దర్శించుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

– ఘనస్వాగతం పలికిన ఆలయ కమిటీ,టిడిపి నాయకులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి చిత్తూరు జిల్లా,పడమటి మండలాలలో తొలి గంగ జాతర అత్యంత వైభవంగా నిర్వహించే మదనపల్లె సిటిఎం నలవీర గంగాభవాని జాతర శుక్రవారం రాత్రి తిరణాలను పురస్కరించుకొని అమ్మవారిని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా దర్శించుకున్నారు.ఇందులో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు,తెలుగుదేశం పార్టీ నేతలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ అత్యంత శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి జాతర వైభవంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియ జేశారు.వేలాది తరలివచ్చే భక్తులకు మదనపల్లి పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందని,ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నివసతులను కల్పించడం జరిగిందని కితాబునిచ్చారు.శుక్రవారం రాత్రి ఎటువంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా అమ్మవారి జాతర వైభవంగా నిర్వహించేందుకు పోలీసులుసైతంఅన్నిఏర్పాట్లుచేపట్టడం సంతోషమని తెలిపారు.అమ్మవారి కృపతో రైతులు,ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోఅలయకమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీనాయకులురెడ్డిరాంప్రసాద్,చల్లా నరసింహులు, మిట్టపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# సిఎం సహాయనిధి పేదలకు వరం

– సి.యం.రిలీఫ్ పండ్ చెక్కును బాధ్యుల ఇంటి వద్దకే వెళ్లి అందజేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి

**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలం టి.కమ్మపల్లి గ్రామానికి చెందిన నేలపాటి సాంబయ్య కూతురు తీక్షిత పేరున 80,000 రూపాయలు సీ.ఎం.రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన చెక్కును నేలపాటి సాంబయ్య ఇంటికి స్వయంగా వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూ పానంద రెడ్డి, సతీమణి ముక్కా వరలక్ష్మి అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఎప్పుడు అండగా మన అందరి కూటమి ప్రభుత్వం ఉంటుంది అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల సాయి గిరీష్ రెడ్డి, సాయి రాహుల్ రెడ్డి, పోలినేని సుబ్బరాయుడు నాయుడు, కావుటూరు శ్రీరాములు నాయుడు, పోలు ప్రేమ కుమార్, సింగమాల రెడ్డయ్యరెడ్డి, ఎన్.డి.ఏ కుటమి నాయుకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్కొన్నారు

# మహనీయుల వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉంది

– ఏఓ కృష్ణుడు



**రాయచోటి, రూరల్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత, రాష్ట్ర 2 వ ముఖ్యమంత్రి, దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో, జిల్లా ఎస్పీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఏవో బి.కృష్ణుడు, దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి, పుష్ప గుచ్ఛాలతో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ఘన నివాళులు అర్పించడం, ఇలా మనమందరం కలిసి మహనీయుల వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని, తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు దామోదరం సంజీవయ్య అని ఆయన అన్నారు.దామోదరం సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా కల్లూరు మండలం, పెద్దపాడులో మునెయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించారు. 1935 లో కర్నూలుమున్సిపాలిటీఉన్నత పాఠశాలలో చేరి, 1938లో ఎస్.ఎస్.ఎల్.సిలో జిల్లాలోనే ప్రథమునిగా ఉత్తీర్ణుడయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి మరియు తొలి దళిత ముఖ్యమంత్రి సంజీవయ్య సంయుక్త మద్రాసు రాష్ట్రముతో పాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వములో అనేక మార్లు మంత్రి పదవులను నిర్వహించారు. 38 సంవత్సరాల అతి పిన్న వయసులో ముఖ్యమంత్రిఅయినఘనతఆయనకే దక్కింది. దామోదరం సంజీవయ్య స్మృతులు, సేవలను స్మరిం చుకున్న జిలాపోలీసుఅధికారులు,సిబ్బంది.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వి.జె.రామకృష్ణ, టి.జాన్ జోసెఫ్, యం.పెద్దయ్య , మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఐ.రవిశంకర్ రెడ్డి , ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది, పోలీసులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# రైలు నిలుపుదల చేయాలి

రైల్వే అధికారికి వినతి పత్రం అందజేసిన మురళి



చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌కి వినతిపత్రం ఇస్తున్న మురళి

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరుకి రైల్వే పరంగా చాలా వంద సంవత్సరాల చరిత్ర ఉందనిఅలాంటిది నేడు నిర్మానుషంగా తయారైం దని బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ శుక్రవారం సౌత్ సెంట్రల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌కి లిఖిత పూర్వకంగా లేఖ రాయడం జరిగింది. నందలూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ మెంబర్ మరియు సీనియర్ రైల్వే కాంట్రాక్టర్ రాచూరి మురళి ఆధ్వర్యంలో ఆ లేఖను సికింద్రాబాద్ లోని పిఆర్ఓ ను కలిసి అందజేయడం జరిగిం దని తెలిపారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ నందలూరులో రైల్వే ప్రాముఖ్యత రానురాను పూర్తిగా తగ్గిపోతుందని కరుణాకు ముందు నిలుపుదల కలిగిన రైళ్ళను తిరిగి నిలుపుదల చేసేందుకు అనుమతి ఇవ్వాలనిఈ లేఖ ద్వారా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ శ్రీధర్ కు అందజేయడం జరిగిందన్నారు. ఇందులో వెంకటాద్రి ఎక్స్ప్రెస్ మరియు ఇంటర్సిటీ, ముంబై చెన్నై ఎక్స్ప్రెస్, ముంబై సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ ల స్టాపింగ్ కొరకు వినతిపత్రంలో ఆయనకు అందజేయడం జరిగిందని అందుకు రైల్వే అధికారి సానుకూలంగా స్పందించి ఈ సమస్యపై త్వరలోనే పరిష్కారం దిశగా తీసుకెళ్తానని మాట ఇవ్వడం జరిగిందని మురళి తెలిపారు.

# పెన్షన్ కోసం ఓ వికలాంగుడు నడిరోడ్డులో నిరసన



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం గంగిరెడ్డిపల్లి పంచా యతీ రేకలకుంట తండా కు చెందిన రాందాస్ నాయక్ గత కొన్నేళ్ల క్రితం ప్రమాదంలో కాలు కోల్పోయాడు. ఆయన దీనస్థితి చూసి చక్రాల బండి సైతం మంజూరు చేసిన ప్రభుత్వం పెన్షన్ ఇవ్వక పోవడం విచార కరం. శుక్రవారం రాందాస్ నాయక్ నాకు పెన్షన్ రాలేదని అధికారులకు సైతం మొరపెట్టుకున్న మంజూరు కాలేదని హరిత సర్కిల్లో ఎర్రటి ఎండలో నడిరోడ్డుపై చక్రాల కుర్చీ తో అడ్డంగా బైటాయించి నిరసన వ్యక్తం చేశాడు. సుమారు గంటకు పైగా నడిరోడ్డుపై రాందాస్ నాయక్ నిరసనతో వాహనదారులు వెళ్లడానికి ఇబ్బందులు పడ్డారు. నాకు పెన్షన్ మంజూరు చేసేంతవరకు నేను అడ్డు తొలగనని భీష్మించి కూర్చున్నాడు. అనంతరం పలువురు రాందాస్ నాయక్ దీనస్థితిపై ఆవేదన చెంది అతనికి నచ్చజెప్పి పెన్షన్ మంజూరు చేయిస్తామని చెప్పడంతో అడ్డు తొల గాడు. నేడు మండలంలో దర్జాగా తిరిగే పలువురు15000, 10000, 6000 అక్రమ సర్టిఫికెట్లతో పెన్షన్లు పొందుతున్నారు. ఇలాంటి నిరుపేద వికలాంగులకు పెన్షన్ మంజూరు కాకపోవడం పై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రాందాస్ నాయక్ కు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# మహాసభలను జయప్రదం చేయండి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఈనెల 16వ తేదీన అన్నమయ్య జిల్లారాయచోటిలోని అజయ్ కళ్యణ మండపంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో మహాసభలు నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా బీసీ మహిళ అధ్యక్షురాలు పద్మ పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు అన్నిమండలాల,అన్నిగ్రామాల,అన్నిసంఘాలఅధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, బిసి సభ్యులందరు బారీగా వీజరై మహాసభను విజయవంతం చేయాలని ఆమెకోరారు.ఈసమావేశంలోచిన్నరెడ్డియ్యయాదవ్,నాగీశ్వర, మల్లికార్జున, వెంకటరమా, జియరాం, రవి, రమని, నాగేంద్ర బాబు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం
15 ఫిబ్రవరి 2025

# బాలికల ఉన్నత పాఠశాలను అకస్మిక తనిఖీ

### దొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక ఆహార నాణ్యతను పరిశీలన
### శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను శుక్రవారం అకస్మిక శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అకస్మిక తనిఖీ నిర్వహించారు. పులివెందుల పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను అకస్మిక తనిఖీ చేసి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక ఆహార నాణ్యతను పరిశీలించడం జరిగింది. అనంతరం విద్యార్థులను భోజన నాణ్యతపై, సదుపాయాలపై అడిగి తెలుసుకోన్నారు. విద్యార్థులు భోజనం, పప్పు బాగున్నాయని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి తెలిపారు. కోడిగుడ్డు నాణ్యత పై పరిణామంపై విద్యార్థులు వారి దృష్టికి తీసుకురాగా వెంటనే శాసనమండలి సభ్యులు కోడిగుడ్డు బరువును వెయిట్ మిషన్ ద్వారా పరిశీలించడం జరిగింది. 50 గ్రాములు ఉండాల్సిన ఒక్కొక్క కోడిగుడ్డు బరువు 38 నుంచి 40 లోపు ఉండడంతో శాసనమండలి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అక్కడే అధికారులతో మాట్లాడి దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని, అలాగే గుడ్లను సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాము చెప్పిన సమస్యను వెంటనే పరిష్కరించిన శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థులు అధ్యాపక సిబ్బంది టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో పలువురికి ప్రాణదానం



వేంపల్లె, మేజర్‌న్యూస్: రక్తదానం చేయడం వల్ల పలువురికి ప్రాణదానం చేసినట్లేనని ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. శుక్రవారం ఆర్కే వ్యాలీ క్యాంపస్లో పుల్వామా వీర సైనికుల సౌర్యానికి త్యాగానికి గుర్తుగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం పుల్వామా చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద రక్తదానం చేయడం ద్వారా రక్తదాత ఆరోగ్యంతో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదాతయే పుణ్య కార్యక్రమం అని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ భాగస్వాములై రక్తదానం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రక్త నిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భార్గవ్, ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ లోకేష్, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలోఆర్కే వ్యాలీ హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ విద్యార్థులు 105 మంది ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన రక్తదాతలను డైరెక్టర్‌తో పాటు అధ్యాపకు బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ అమరేంద్ర కుమార్, పరిపాలనాధికారి రవికుమార్, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ దీప్తి, ప్రోగ్రాం అధికారులు అపర్ణ, అనిల్ కుమార్ రెడ్డి, తిరుపతి రెడ్డి, విశ్వనాథరెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి సిబ్బంది, బిసి టిసి వాహన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక ప్రణాళిక రూపకల్పన కార్యక్రమాలపై శిక్షణా కార్యక్రమం



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలంలోని స్థానిక శ్రీ శక్తి భవనం నందు మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులకు పులివెందుల నియోజకవర్గంలోని వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లకు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు ఆదర్శ మండల మహిళా సమాఖ్య, గ్రామసమాఖ్య లక్ష్యాలు సాధించుటకు వార్షిక ప్రణాళిక రూపకల్పన కార్యక్రమాలపై శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు వెంకటేశ్వరరావు, బాలస్వామి మాట్లాడుతూ సభ్యుల కళ, సంఘం కళ, సమాఖ్య కళలను సాధించుటకు డ్వాక్రా సంఘాలలోనూ గ్రామ సమాఖ్యలోనూ మండల మహిళా సమాఖ్యల 8 మార్పు అంశలైన విద్య ఆరోగ్యం వ్యవసాయం జీవనోపాదులు సామాజిక భద్రత సామర్థ్యాల పెంపు ఆస్తుల సృష్టి,ప్రవర్తనలో మార్పు మొదలగు అంశాల పైన శిక్షణను నిర్వహించారు. వేముల ఏపిఎం ఆంజనేయులు, గురురాజు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల గ్రామ సంఘాల, మండల మహిళా సమాఖ్య కళలను సాధించుటకు సంస్థలు, సిబ్బంది నిర్థిష్టమైన ప్రణాళిక, నిధులను పారదర్శకంగా ప్రణాళిక యుతంగా అనుసంధానం చేయా లని, కమ్యూనిటీ కో ఆర్డినేటర్‌లు, గ్రామ సమాఖ్య అసిస్టెంట్‌లు ఏ కార్యక్రమాన్ని ఏ టైంలో పూర్తి చేయాలి అనే ప్రణాళికలను రూపొందించి గ్రామసంఘ కార్యవర్గ సభ్యులకు శిక్షణ లు ఇచ్చి అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గంలోని అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు మంజునాథ వెంకటనారాయణ కొండాపురం మండలం ఏపిఎం ఓబులేసు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు శ్రీ లక్ష్మి కోశాధికారి కుమారి అకౌంటెంట్ చిన్న రెడ్డి మండల సమాక్య కార్యవర్గం సభ్యులు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పీహెచ్సీ సెంటర్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన మలేరియా అధికారి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: యర్రగుంట్ల పిహెచ్సి, అర్బన్ పిహెచ్సి సెంటర్‌లను శుక్రవారం జోనల్ మలేరియా అధికారి లక్ష్మీనాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ల్యాబ్‌ను, రిజిస్టర్లు తనిఖీ చేసి తప్పనిసరిగా మలేరియా పాజిటివ్ కేసులు ఉంటే జిల్లా అధికారికి రేఫర్ చేయవలసిందిగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అర్బన్ పీహెచ్సీలో ల్యాబ్ ను తనిఖీ చేసి డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో శ్రీరాముల పేట సచివాలయం పరిధిలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోమల గురించి దోమల పుట్టుక గురించి, దోమల వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు యర్రగుంట్లలో అర్బన్ పిహెచ్సిలో ఎటువంటి సమస్యలు లేవు, అందరూ బాగా పనిచేస్తారు. ప్రొద్దుటూరు హాస్పిటల్లో ఎవరూ పలికే వారు లేరు దయచేసి అక్కడ ఒక విషయం మీరు గమనించి వారికి సలహాలు సూచనలు ఇవ్వండి అని ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్లు డాక్టర్ జోష్నా, డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి సబ్ యూనిట్ ఆఫీసర్ లక్ష్మయ్య ఎంపీహెచ్వో రవిశంకర్ రాజు సూపర్వైజర్లు ఓబులేసు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పురవీధుల్లో విహరించిన శ్రీ రంగనాథ స్వామి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం హనుమంతుల వారు తోడు రాగా పులివెందుల పురవీధులలో శ్రీ రంగనాథ స్వామి వారు తన దేవరులైన శ్రీదేవి భూదేవి అమ్మవారితో కలిసి ఊరేగారు. అంతకు ముందు స్థానిక పూలంగళ్ల సర్కిల్ నందు భక్తుల సందర్శనార్థం హనుమద్ వాహనంపై కొలువుతీరిన శ్రీదేవి భూదేవి సమితుడైన శ్రీ రంగనాథ స్వామిని నిలిపి ఉంచారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకటరమణ తదితరులు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలు కల్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణరాజ శర్మ పర్యవేక్షణలో శశిధర్ స్వామి ,రాజసింహ శర్మ నాగపనీంద్ర శర్మలు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులను అందుకున్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానం...!

### మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



బద్వేల్, మేజర్ న్యూస్: మున్సిపాలిటీ పరిధిలో నిస్వయం సహాయక సంఘాల సభ్యుల కుటుంబాలకు చెందినవారికి మెప్మా ఆధ్వర్యంలో నేషనల్ అప్రెంటిస్ ట్రైనింగ్ స్కీం (నాట్స్), ఆశ సొసైటీ వారిచే స్కిల్ డెవలప్మెంట్ వారు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇవ్వడం కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. శిక్షణకు ఎంపిక అయిన అభ్యర్థులకు శిక్షణ తో పాటు శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ తో పాటు స్టయిఫండ్ గా రూ.నెలకు 3,500 లను అందజేయడంజరుగుతుంది అన్నారు. దరఖాస్తు చేసుకొనే అభర్థులు కావలసిన పత్రాలుఆధార్, డిగ్రీ, ఇంటర్, పదో తరగతి సర్టిఫికెట్లతో ఈ నెల వ 20తేదీ లోపు మెప్మా ఆఫీసు నందు దరఖాస్తు చేసుకోవలెను. ప్రతి లబ్ధిదారులు2021 తర్వాత డిగ్రీ ఉతీర్ణత చెందాలన్నారు. లబ్ధిదారులకు ఏవైనా సందేహాలున్నచో వివరములకు ఈ ఫోన్ నెంబర్ కు79016 10301 ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు.

# అల్లాడుపల్లె దేవస్థానం ఈవోగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ గౌడ్



చాపాడు మేజర్ న్యూస్ : మండలంలోని అల్లాడుపల్లె శ్రీశ్రీశ్రీ వీరభద్రస్వామి దేవస్థానం ఈవోగా కె. శ్రీనివాస్ఈ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సంవత్సరం జరగబోవు శివరాత్రి ఉత్సవములకు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీ కె .రామచంద్ర మోహన్ శ్రీనివాస్ గౌడ్ ను నియమించారు. ఇక్కడ పని చేస్తున్న మారుతి ప్రసాద్ నుండి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం బాధ్యతలు తీసుకోవడం జరిగింది. శ్రీ వీరభద్ర స్వామి దేవస్థాన శివరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, చైర్మన్ శ్రీ వీర నారాయణ యాదవ్ మరియు సభ్యులు తదితరులు సాధారణంగా నూతన ఈవోని ఆహ్వానించి శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది,తర్వాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు వీర నారాయణ యాదవ్ వారి ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చిన్న స్వామి,రామ గోవింద్య,నరేంద్ర స్వామి, భరత్ స్వామి వారితో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు...

## సెమిస్టర్ ఫలితాల్లో యూనివర్సిటీ ఫస్ట్ నిలిచిన రాచపూడి నాగభూషణం కళాశాల



బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్: డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో రాచపూడి నాగభూషణం డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను చూపారని కళాశాల పరిపాలన అధికారి రాచపూడి సాయి కృష్ణ తెలిపారు. మొత్తం 13 గ్రూపులకు గాను12 గ్రూపుల్లో యూనివర్సిటీ ఫస్ట్ లో నిలిచిందన్నారు. అన్ని గ్రూపుల నుండి మొదటి సెమిస్టర్ లో 11 మంది విద్యార్థులు10 కి 10 పాయింట్లు సాధించినందుకు తమకెంతో సంతోషంగా ఉందన్నారు. దాదాపు 50 మంది కి పైగా విద్యార్థులు9.0 పైన ఎస్.జి.పి.ఏ. సాధించారన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ మొదటి , సెమిస్టర్ లో 10 కి 10, బి సి ఎ మొదటి , మూడవ సెమిస్టర్ లో 9.5, బీకాం మొదటి, మూడవ సెమిస్టర్ లో9.5, ఒకేషనల్ డైరీ సైన్స్ మొదటి సెమిస్టర్‌లో10 పాయింట్లు సాధించడంతో కళాశాల టౌన్ ఫస్ట్ లో నిలిచిందని ఆయన అన్నారు. మంచి మార్కులు సాధించి కళాశాలని ఉన్నత స్థానంలో ఉంచినందుకు ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపకులు బాల ఓబులేసు, అశోక్, లక్ష్మీదేవి, రాధా, షాహినా, రామసుధ తదితరులు విద్యార్థులను అభినందించారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి కలిసి వినతి పత్రం ఇచ్చిన స్టేట్ పిజిటి,జిల్లా పిజిటి నాయకులు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పశ్చిమరాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని పిజిటి స్టేట్ కన్వీనర్ చెరుకూరు శ్రీనివాసులు,కడప జిల్లా పిజిటి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆవుల వెంకట్ కలిసి హై స్కూల్ ప్లస్, పిజిటి సమస్యలపై కలిసి చర్చించి వినతి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై స్కూల్ ప్లస్ వ్యవస్థను ఎవరు రద్దు చేయలేదని, మీడియాలో వచ్చే కథనాలను మీరు నమ్మవద్దని వారు తెలియజేయడం జరిగింది. అంతే కాకుండా ఆయన సానుకూలంగా స్పందిస్తూ ఉపాధ్యాయుల సంక్షేమమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీజీటీ అసోసియేషన్ స్టేట్ కన్వీనర్ చెరుకూరు శ్రీనివాసులు, పిజిటి జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆవుల వెంకట్,ప్రధాన కార్యదర్శి కే.సురేష్ కుమార్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు అవ్వారి రమేష్,జిల్లా ఉపాధ్యక్షుల గుర్నాథ్ రెడ్డి, రామ గంగిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీలో బయట పడ్డ అక్రమాలు



కాశినాయన, మేజర్‌న్యూస్: నరసాపురం మండలంలోని 38 గ్రామాలకు సంబంధించి 19వ విడత సామాజిక తనిఖీల భాగంగా గురువారం ప్రజా వేదిక నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో పనికి వెళ్లకున్నా వారి స్థానంలో కుటుంబ సభ్యుల అకౌంట్లలో నగదు జమచేసుకొని లబ్ధిపొందారు. మస్టర్ నిర్వహణ, ఇతర రికార్డులను సక్రమంగా నిర్వహించలేదని, ఆయా గ్రామాల్లో జరిగిన పనిలో తప్పిదాలకు ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ ఆఫీసర్‌లు బాధ్యత వహించాలన్నారు. బాధ్యతారహితంగా వ్యవహరించిన సిబ్బంది పై కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రొసీడింగ్ ఆఫీసర్ నాగరత్నమ్మ తెలిపారు.

## చవ్వా సుదర్శన్ రెడ్డి నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్ లోని చవ్వా సుదర్శన్ రెడ్డి (67) మరణించడంతో ఆయన భార్య సుభద్ర, కుమారులు వెంకట సాయినాథ్ రెడ్డి, సుమంత్ రెడ్డి, కోడళ్ళు అనురాధ, సాయి పుష్పలు చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డిష్ వెంకట రెడ్డి సమక్షంలో నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడంతో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని నివాసం వద్ద పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మధ్యంతర వయసులో అనుకోని సంఘటనల కారణంగా చూపు కోల్పోయి అంధత్వంతో బాధ పడుతున్న వారికి చూపు ఇవ్వాలనే సంకల్పం కలిగి కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు, బంధువులు మరణించిన సమయంలో నేత్ర దానానికి అంగీకరించి 9866727534, 7093204537 లేదా 9966509364 లకు సమాచారం అందిస్తే మృత దేహం వద్దకే వచ్చి అంత్యక్రియలకు ఎలాంటి అంతరాయం కలగకుండా కార్నియాలను సేకరించడం జరుగుతుంది. కావున అపోహలు వీడి నేత్రదానానికి ప్రతి కుటుంబం ముందుకు రావాలని తద్వారా అంధ రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని అన్నారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## గ్రామాల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచాలి

### ఎంపీడీవో వెంకట రమణారెడ్డి



రాజుపాళెం, మేజర్‌న్యూస్: గ్రామాల్లోస్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో వెంకటరమణారెడ్డి కోరారు శుక్రవారం మండల పరిషత్ సభ భవనంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై మండల గ్రామస్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులకు అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతినెల మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు ప్రతి గ్రామ పంచాయతిపరిధిలో పరిసరాల పరిశుభ్రత పై ర్యాలీలు నిర్వహించి వాటి ఆవశ్యకతను తెలియజేయాలన్నారు ఎక్కడంటే అక్కడ చెత్తా చెదరని వేయకుండా చూడాలన్నారు గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం కూడా బాగుంటుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళుతుందని అందుకు అనుగుణంగా మండల, గ్రామ స్థాయిఅధికారులు ప్రజాపతినిధులు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు ఈ అవగాహన సదస్సులోఇఓ పి ఆర్ డి షాకిర్ అలీ ఖాన్ ఏవో శివరామ కృష్ణారెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గౌతమి ఎంఈఓ రామస్వామి రెడ్డి రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ వల్లి వెలుగు ఏపీఓ సుజాత ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు గ్రామపంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



తొండూరు మేజర్ న్యూస్ : తొండూరు మండలం సంత కొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాలూరు లో ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ అందజేయాలని, ప్రతి శుక్రవారం తప్పని సరిగా డ్రైడే పాటించాలని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు ఎవ్వరికైనా జ్వరం వచ్చినట్లు అయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించాకోవాలని సిద్దయ్య అన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం మాట్లాడుతూ నీటి తొట్లు, నీటి డ్రమ్ములు పై మూతలు ఉంచాలని, దోమకాటు కు గురి కాకుండా దోమ తెరలు వాడాలని, దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయి కాబట్టి జాగ్రత్తలు పాటించాలి అని సుబ్రమణ్యం అన్నారు.ఈ కార్యకమములో యం.ఎల్.హెచ్.పి.సి. హెచ్.ఓ. శ్రీలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు రమణ,మేరీ. ఆశా కార్యకర్త కాంతమ్మ 104 సిబ్బంది పాల్గొన్నారు.

## నటకళా తపస్వి మా ఏవీఎస్ రాజుకు డాక్టరేట్



కడప ఎడ్యుకేషన్,మేజర్‌న్యూస్:కడప నగరంలోని శంకరా పురానికి చెందిన" కళా తపస్వి" మా ఏవీఎస్ రాజుకు అమెరికాకు చెందిన గ్లోబల్ పీస్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది గత 9 వ తేదీ విశాఖపట్నం లోని పబ్లిక్ లైబ్రరీలో నిర్వహించిన కార్యక్ర మంలో ఏవీ సుబ్బరాజు, డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కడపలోని రచయితల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లోమాట్లాడుతూ తాను గత కొన్ని సంవత్సరాలుగా కడప శంకరా పురం లో ఉంటున్నట్లు చెప్పారు.నాలుగున్నర దశాబ్దా లుగా కళామతల్లి సేవలో ఉంటూ సామాజిక స్పృహ కలిగించే వందకు పైగా లఘు చిత్రాలకు రచన చేసి, దర్శకత్వం వహించ డంతో పాటు ఆ చిత్రాలలో తాము నటించానని చెప్పారు.తన కళా సేవను గ్లోబల్ పీస్ యూనివర్సిటీ గుర్తించి డాక్టరేట్ ప్రదానం చేయడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు.ఈ డాక్టరేట్ తనకు మరింత సేవ చేసేందుకు బాధ్యతను పెంచిందని చెప్పారు.తమ సరస్వతీపురంలో ఉన్న ప్రముఖ బుర్ర కథ కళాకారుడు దివంగత కమ్మూ సాహెబ్ తనలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సాహం ఇవ్వడం వల్లే తాను ప్రతిభగల కళాకారుడిగా రాణించడం జరిగిందని ఏవి సుబ్బరాజు చెప్పారు.తనతో పాటు తన మిత్రుడు రాజంపేటకు చెందిన పసుపు లేటి గోపినాథ్ కు డాక్టరేట్ రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## భూ సేకరణపై గ్రామస్తులతో చర్చించిన ఆర్డీవో




ముద్దనూరు మేజర్ న్యూస్ : నేషనల్ హైవే భూ సేకరణకు సంబంధించి నష్టపరిహార విషయమై, ముద్దనూరు మండలంలోని యామవరం, చింతకుంట, కమ్మవారిపల్లె గ్రామస్తులతో జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ మాట్లాడడం జరిగిందని ముద్దనూరు ఇన్చార్జి తాసిల్దార్ వరద కిషోర్ రెడ్డి తెలిపారు. అలాగే యామవరం గ్రామంలో ల్యాండ్ కన్వర్షన్, అలాగే ముద్దనూరు గ్రామం నందు పెట్రోల్ బంక్ కు సంబంధించి, ఎన్ ఓ సి గురించి తనిఖీ చేయడం జరిగిందని ఇన్చార్జి తాసిల్దార్ వరద కిషోర్ రెడ్డి వివరించారు.

# విద్యార్థులు ఏ సమస్యనైనా మనోధైర్యంతో ఎదుర్కోవాలి

వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం నాయకులు



పులివెందుల, మేజర్‌న్యూస్ : విద్యార్థిని విద్యార్థులు యువతులు చిన్న చిన్న సమస్యలకు పరిష్కారమే లేదన్నట్టుగా ,మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్యలకు పాల్పడడం సరికాదని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకులు రామ్ లక్ష్మణ్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం చైతన్య జూనియర్ కాలేజీ లో విద్యార్థులకు మనో ధైర్యం నింపడం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామ్ లక్ష్మణ్ రెడ్డి రాఘవేందర్ రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు యువతులు మానసిక సమస్యలకు పరిష్కారం ఉంటుందని ఎవరు కూడా ఒత్తిళ్లకు లోనై తమ నిండు జీవితాలను బలి చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మానసిక ఒత్తిళ్లను తగ్గించుకోవడానికి , జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవడానికి మార్గాలను సూచించారు. రోజువారి కార్యక్రమలు, కళాశాలలో పరీక్షలకు సిద్ధం కావడం చదివినది గుర్తు లేకపోవడం ఎవరైనా అవమానకరంగా గెలిచేసిన ఆత్మహత్యమే శరణ్యం అని భావించడం సరికాదని అన్నారు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉంటాయని అన్నారు యోగ, ధ్యానంతో మానసికంగా ఒత్తిళ్లను ఎలాంటి ఇబ్బందులనైనా జయించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

# రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ



జమ్మలమడుగు (మైలవరం)మేజర్ న్యూస్:మైలవరం మండలంలోని వద్దిరాల పంచాయతి పరిధిలోని వద్దిరాల మరియు ధన్నవాడ, గొల్లపల్లె గ్రామాలలో ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతున్నట్లు సచివాలయ వ్యవసాయ సహాయకుడు ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ గ్రామంలో సొంత భూమి కలిగిన ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని గ్రామ రైతులకు అవగాహన కల్పించారు.అలాగే రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్య ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మారి అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఇది వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ మరియు భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం అని, భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపైన సూక్ష్మ పోషకాలు, వ్యవసాయ యాంత్రీకరణ, పంట రుణాలు వంటి పథకాలకు వర్తిస్తుందని అన్నారు. రైతులు దూర ప్రాంతాల్లో ఉన్నా ఆధార్ కు ఫోన్ నెంబర్ లింకు అయిన నెంబర్ కు ఓటిపి వస్తుంది. ఓటిపి ద్వారా కూడా రైతులు నమోదు చేసుకోవచ్చును అన్నారు.ఎన్ని గ్రామాల్లో పొలం ఉన్న ఒక చోట నమోదు చేసుకుంటే సరిపోతుందన్నారు.రాబోయే రోజుల్లో ప్రతి పథకం కూడా విశిష్ట గుర్తింపు (యూనిక్ ఐడి )సంఖ్య ద్వారానే పథకాలు పారదర్శకంగా అమలుచేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ప్రతి రైతు ప్రభుత్వ పథకం లబ్ది పొందేలా రైతు విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఇంకా ఎవరైనా నమోదు చేసుకొని వారు ఉంటే త్వరగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నామని వ్యవసాయ సహాయకుడు ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు వినతి పత్రం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీలోని గిరి నగర్ కాలనీ, సుందరయ్య నగర్ చెంచు కాలనీ వాసులు దాదాపు 2500 మంది ప్రజలను గ్రామ సచివాలయం 1 అతి సమీపంలో ప్రజలందరికీ అందుబాటులో ఉండగా వీరందరిని దాదాపు 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామ సచివాలయం 2 లో చేర్చడం అన్యాయమని అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు, టిడిపి ఎస్సీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు బండి ఓబులేష్, గిరి టిడిపి నాయకులు బొజ్జ పుల్లయ్య దాసరి పల్లె రమేష్‌లు పేర్కొన్నారు. దీనివలన ప్రజలు ఏ చిన్న సమస్యకైనా మూడు కిలోమీటర్లు వెళ్ళవలసి వస్తుందని తెలిపారు. క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్, రేషన్ కార్డుల కొరకు గానీ రైతుల సమస్యలకు కానీ ఏ చిన్న సమస్య వచ్చిన అక్కడికి వెళ్ళవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయం దగ్గరికి వెళ్లాలంటే కనీసం వంద రూపాయలు ఖర్చు చేసి ప్రత్యేకంగా ఆటోను తీసుక వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్నారు. ఈ విషయంపై పూర్తి విచారణ జరిపి న్యాయం చేయాలని గిరి నగర్ ప్రజలు కోరుకుంటూ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.

# పుల్వామా అమర వీరులకు ఘననివాళి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : 2019 ఫిబ్రవరి 14 న పుల్వామా ఉగ్రమూకల దాడిలో అసువులు బారిన మన దేశపు వీర జవాన్ లకు స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రివర్యులు డాక్టర్ డి ఎల్ రవీంద్రారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ యస్ కె వలి ఆదేశాలమేరకు కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్ర శేఖర్ అధ్యక్షతన యన్.యస్.యస్ యూనిట్ ఆద్వర్యంలో వారి చిత్రపటాలకు పుష్పగుచ్ఛములతో ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ దేశ రక్షణలో భాగంగా 2019 ఫిబ్రవరి 14వ తేదీన ఉగ్రముఖల దాడిలో వీర మరణం పొందిన అమరవీరులను స్మరించుకోవలసిన బాధ్యత ప్రతి భారతీయ పౌరుడు పై ఉందని ఈరోజు మనం ఇక్కడ ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే దానికి కారణం మన ఆర్మీ జవాన్‌లు అని వారు మనకోసం ప్రాణాలను పణంగా పెట్టి కుటుంబాలకు దూరంగా ఉంటూ మనకు రక్షణగా ఉంటున్నారని అటువంటి వారిని మనం గౌరవించాలని దేశ రక్షణ కోసం పాటుపడే ప్రతి వ్యక్తులను మనం గౌరవించాల్సిన బాధ్యత ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జగన్,యన్ యస్ యస్ ప్రోగ్రాం ఆఫీసర్ స్వప్న,సందీప్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి : ఎస్.ఐ.



వేంపల్లె మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం సూచించిన జాగ్రత్తలు పాటించాలని వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో వాహనదారులకు హెల్మెట్ వాడకంపై ఎస్సై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు తప్పనిసరిగా వాడాలని కోరారు. హెల్మెట్ ధరించకుండా పోవడంతో చాలా మంది ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని, శరీర అంగవైకల్యాలకు గురవుతున్నారని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమా దాల నివారణకు ట్రాఫిక్ రూల్స్ ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అంతేకాకుండా వాహనాలకు సంబంధించి రికార్డులు, లైసెన్సు తప్పనిసరి కలిగి ఉండాలన్నారు. నిభందనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# విలువలకు మారుపేరు శ్రీ దామోదరం సంజీవయ్య

జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్



కడప సిటీ, మేజర్‌న్యూస్: నిజాయితీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారుపేరైన శ్రీ దామోదరం సంజీవయ్య అని జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన శ్రీ దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో మహనీయుడి చిత్రపటానికి జిల్లా ఎస్.పి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దామోదరం సం జీవయ్య జీవిత ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమన్నారు. రాష్ట్ర మంత్రిగా, ఆంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా సేవలు అందించారని కొనియాడారు. చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వితంతువులు, వృద్ధులకు పింఛన్ ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టార న్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టడానికి, ప్రజల ఇబ్బందులు తొలగించడానికి ఏ.సి.బి. వ్యవస్థను దేశంలోనే మొట్టమొదటి సారిగా ఏపీలో స్థాపించారన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవలందిస్తూ ప్రజా హిత పాలన కోసం అనేక సంస్కరణలు అమలు చేశారని వివరించారు. ప్రజా సంక్షేమం అమలులో అందరి మన్ననలను పొందారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ (ఎస్పీ అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, జిల్లాలోని డి.ఎస్.పి లు, సి.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణి

డిప్యూటి డియం హెచ్ ఓ డాక్టర్ మల్లేష్



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా అందత్వ నివారణ కార్యక్రమంలో బాగంగా విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి ప్రస్తుతం ప్రభుత్వం నుండి వచ్చిన కంటి అద్దాలను కంటి అధికారి చంద్రమౌళి అధ్వర్యంలో బద్వేలు డిప్యూటి డియంహెచ్ ఓ డాక్టర్ వి.మల్లేష్ పంపిణీ చేసినట్లు ఆప్తాల్ మిక్ ఆఫీసర్ గజ్జల చంద్రమౌళి తెలియజేశారు. బాలికల ఉన్నత పాఠశాలలో 60 మంది బాలికలకు ఉచితంగా కంటి అద్దాలు అందజేసినట్లు చంద్రమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లేష్‌తో పాటు కృష్ణాపురం అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి సుమధుర, కంటి అధికారి చంద్రమౌళి, బాలికల ఉన్నత పాఠశాల హెడ్ మిసెస్ జి.భవానీ దేవి ఏఎన్‌యంలు సుజాత, కెజియమ్మ, ఆశా కార్యకర్త మున్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలన సదస్సు




యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : స్థానిక జువారి సిమెంట్ కర్మాగారంలో డాక్టర్ నరసింహారెడ్డి, శ్రీలతల ఆధ్వర్యంలో శుక్రవారం క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు యర్రగుంట్ల పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జోష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సహజంగా క్షయ వ్యాధి సిమెంట్ కర్మాగారంలో నుంచి విలువడే దుమ్ము ధూళిలో ఉదయం నుంచి సాయంకాలం వరకు పనిచేయడం వలన మీకేమైనా దగ్గు ఆయాసం ఉన్న ఆసుపత్రికి వచ్చి గల్ల పరీక్ష చేయించుకుని క్షయ వ్యాధి తెలుసుకోవచ్చు. వ్యాధి తగిన ట్రీట్మెంట్ తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పీహెచ్ సూపర్వైజర్ ఓబులేసు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి .. మీ కుటుంబముతో సుఖసంతోషాలతో జీవించండి..!

### హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు సురక్షితం – అర్బన్ ఎస్సై సత్యనారాయణ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు ..

బద్వేల్,మేజర్‌న్యూస్:హెల్మెట్ ధరించండి.. మీ కుటుంబముతో సుఖసంతోషాలతో జీవించండని అర్బన్ ఎస్సై సత్యనారాయణ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్‌రావు మోటార్ వాహనదారులు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదే శాల మేరకు బద్వేల్ పట్టణంలో అర్బన్ ఎస్సై సత్య నారాయణ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్మెట్ పెట్టుకుని వాహనాలు నడిపితే ప్రాణాలు భద్రమని ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరుతారన్నారు. హెల్మెట్ ధరింపుతో ప్రాణాలుతో మీ కుటుంబ సురక్షితమని వాహనంతోలే ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని బద్వేల్ పట్టణంలోని అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్‌రావు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యత వివరిస్తూ పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ నుండి పలు ప్రధాన రహదారులలో బైకుల మీద తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు, వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతుండటం మనం చూస్తున్నామన్నారు. ఈ ప్రమాదాలవల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమనిబంధనలు పాటి



స్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని తెలియజేశారు. దీంతోపాటు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. ఎం.వి.ఐ శేఖర్‌రావు మాట్లాడుతూ హెల్మెట్ ధరించని వారిపై కఠినంగా యం.వి. యాక్టు ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో బద్వేల్ అర్బన్ రూరల్ పోలీస్ సిబ్బంది మరియు డ్రైవింగ్ స్కూల్స్ యాజ మాన్యం, పెట్రోల్ బంక్ సిబ్బంది మరియు వివిధ ద్విచక్ర వాహనాల షోరూం యాజమాన్యం మరియు మెకానిక్స్, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పండుగ తరహాలో శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తాం

### టీటీడీ జేఈవో వీరబ్రహ్మం



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్: 2025 ఏప్రిల్ 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా పండుగ వాతావరణంలో శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు గురువారం టీటీడీ ఈవో శ్యామల రావు ఆదేశాల మేరకు తిరుపతి లోని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తన పరిపాలన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి టీటీడీ అధికారుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన సమావేశంలో అధికారులతో మాట్లాడుతూ ఏప్రిల్ 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకు తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో నిర్వహించే ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలను పండుగ వాతావరణంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు అధికారులందరూ సమాయత్తమై ఇప్పటినుంచి కార్యాచరణ చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన నిర్వహించే శ్రీ సీత రామ కళ్యాణము రాష్ట్ర పండుగ వంటిదేనని కావున ఏ విషయంలోనూ రాజీ పడవద్దని కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలకకూడదన్నారు. స్వామివారి ముత్యాలు తలంబ్రాలు భక్తులకు అందించే విషయంలో ఎటువంటి సమస్యలు ఉండకూడదన్నారు. ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా స్వామివారి కల్యాణానికి పలు రాష్ట్రాలకు చెందిన భక్తులు ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు, ముఖ్య అతిథులు వచ్చే అవకాశం ఉన్నందువల్ల ఇప్పటినుంచి ఒక మెనూ ప్రకారం అన్న ప్రసాదాలు, వేసవికాలం కావడం చేత మంచినీరు, మజ్జిగ ఎప్పటికప్పుడు ఆలయానికి వస్తున్న భక్తులకు కళ్యాణంలో ఉన్న భక్తులకు అందించాలన్నారు. బ్రహ్మోత్సవాల సహాయార్థం డిప్యూటేషన్ అధికారులకు, శ్రీవారి సేవకులకు మౌలిక వసతులు ఆహారం అందించడం తదితర పనులన్నీ ప్రణాళికల ప్రకారం చేసుకోవాలన్నారు. ఎండ ఉష్ణోగ్రత వల్ల అనుకోని విధంగా వర్షాభావం సంభవిస్తే కళ్యాణంలో ఉన్న భక్తులకు ఎటువంటి అంతరాయం కలగకుండా రక్షణ కవచంగా దానికి తగినట్లుగా కార్యాచరణ చేసుకోవాలన్నారు. ముత్యాలు, తలంబ్రాలు, మజ్జిగ , మంచి నీరు, అన్నప్రసాదాలు అందించేందుకు కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. టీటీడీ అధికారులు విజిలెన్స్ అధికారులు జిల్లాస్థాయి ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని ఈ సంవత్సరం శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేసి అందరి మన్ననలు పొంది జగదభి రాముని పురాతన చరిత్ర నలు దిశల వ్యాపింపచేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో ఉన్నత స్థాయి టీటీడీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తీర్చండి

### రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించండి – జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

సంబేపల్లి, మేజర్‌న్యూస్: ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను తీర్చాలని రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేందర్ రెవెన్యూ సిబ్బందికి సూచించారు. శుక్రవారం సంబేపల్లి తాసిల్దార్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శరాజేందర్ రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశారన్నారు సంబేపల్లి మండల వ్యాప్తంగా పలు సమస్యలపై అర్జీలు వచ్చాయని వాటిలో ఎన్ని పరిష్కరించారని ఎన్ని పరిష్కరించలేదని అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను కొన్నిటిని మాత్రమే పరిష్కరించారు. మిగిలినవి రెండు నెలలు అవుతున్న ఎందుకు పరిష్కరించలేదని వీఆర్వోలను నిలదీశారు రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలపై గ్రామాల్లోకి వెళ్లి ఆ రైతులతో కలిసి వారిసమస్యను అక్కడే పరిష్కరించాలన్నారు అనంతరం ఎస్ సోమవరం గ్రామంలో జరుగుతున్న రీసర్వే



భూములను పరిశీలించారు రీ సర్వే కి సంబంధించి రైతుకు నోటీసులు పంపించి వారిని పొలం వద్దకు పిలిపించి పకడ్బందీగా రీ సర్వే జరిగేలా చూడాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు ప్రభుత్వ భూములను గుర్తించి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి ఆర్ఐ రవికుమార్ మండల సర్వేయర్ హరికృష్ణ వీఆర్వోలు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య పరిరక్షణకై చర్యలు చేపట్టండి

### జోనల్ మలేరియా అధికారి



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ప్రజల ఆరోగ్య పరిరక్షణకై తగు చర్యలు తీసుకోవాలని జోనల్ మలేరియా అధికారి లక్ష్మీ నాయక్ తెలిపారు. శుక్రవారం ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేసి ఇక్కడి వైద్యాధికారి శ్రీకాంత్ అలాగే వైద్యాధికార సిబ్బందితో మాట్లాడి ప్రజా ఆరోగ్య సంరక్షణకై తగు చర్యలు తీసుకోవాలని, జోనల్ మలేరియా అధికారి లక్ష్మీ నాయక్ ఇక్కడి అధికార సిబ్బందిని ఆదేశించడం జరిగిందని, ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రి లోని ల్యాబ్ ను పరిశీలించడం జరిగిందన్నారు . డెంగీ, మలేరియా, కీటక జ నిత వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలపడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల లో డ్రై డే %డ%ఫ్రైడే ప్రతి శుక్రవారం చేయాలని, పరిసరాల పరిశుభ్రం గా , ఉంచుకునేటట్లు ప్రజలకు తెలియపరచాలని, లార్వా సర్వే చేయాలని, ప్రజలకు ఆరోగ్య విద్య ద్వారా వ్యక్తి గత పరిశుభ్రత ప్రాముఖ్య తను తెలియ జెయాలనీ, తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో జోనల్ ఆరోగ్య విస్తరణ అధికారి నిత్య పూజయ్య,,మలేరియా సబ్ యూని ట్‌అధికారి లక్షుమయ్య,ల్యాబ్ టెక్నీషియన్ జాసన్, ఫార్మాసిస్ట్ జగదీశ్, స్టాఫ్ నర్స్ రమాదేవి, ఏ యన్ యం రమా దేవి తదితరులు పాల్గొనడం జరిగిందని ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

# ఎద్దుల కొండ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

### పెండింగ్ పనులను పూర్తి చేస్తాం





వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక వృషబాచలేశ్వర స్వామి దేవస్థానంకు చెందిన ఎద్దుల కొండపైకి భక్తులు వెళ్లేందుకు తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఎద్దులకొండపైకీ తారు రోడ్డు వేసేందుకు ఈఏపి గ్రాంట్ కింద రూ 1.19 కోట్లు మంజూరు అయ్యింది. ఈ నేపథ్యంలో శుక్రవారం తారు రోడ్డు పనులు చేసేందుకు టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. అలాగే టెంకాయ కొట్టి పనులు ప్రారభించారు. ఈ సందర్భంగా టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి నాడు తాను మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి కలిసి ఎద్దుల కొండపై ఉన్న వృషభ చలేశ్వర స్వామి దర్శించుకొనేందుకు రావడం జరిగిందని చెప్పారు. రోడ్డు మార్గం సరిగ్గా లేదని ఎద్దుల కొండపైకి రోడ్డును వేయాలని భక్తులు కోరడంతో అప్పట్లో రోడ్డు పనులు చేసేందుకు మాజీ ఎమ్మెల్సీ బిటెక్ హామీ ఇవ్వడం జరిగిందని చెప్పారు. నిధులు మంజూరైన గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పులివెందుల నియోజకవర్గంలో రోడ్డు పనులు జరగకుండా ఆగి పోవడం జరిగిందని చెప్పారు. ప్రతి పని కూడ అర్థాంతరంగా నిలిచిపోయినట్లు చెప్పారు. పనులు నిలిచి పోవడంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిలిచిపోయిన పనులు చేసేందుకు బిటెక్ ఎంతో శ్రద్ధతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఎద్దుల కొండపై రోడ్డు వేసేందుకు సిఎం చంద్రబాబును, టిఎన్ సిని కలిసి నిధులు రద్దు కాకుండా పనులు చేస్తున్నట్లు చెప్పారు. తారు రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టి పనులు పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. పట్టుదలతో పనులు చేయాలని స్థానిక నాయకులు కూడ ఉన్నట్లు చెప్పారు. మంచి రోడ్డుతో పాటు భక్తులకు సౌకర్యాలు కూడ కల్పించడం జరుగుతుందని చెప్పారు. అలాగే ఎద్దుల కొండపై ప్రహరీ గోడ కూడ నిర్మించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, బిజెపి నేత సుష్మా, పివి రమణ, ఎద్దుల కొండ్రాయుడు, డక్కా రమేష్, వేమా కుమార్, మహమ్మద్, పీరా సాహెబ్, డాక్టర్ కరీముల్లా, రజనీకాంత్ రెడ్డి, ఆలయ ఈవో విశ్వనాథ్ రెడ్డి, ఆలయ సిబ్బంది తో పాటు పలువురు పాల్గొన్నారు.

# అతి వేగం ప్రమాదకరం

**రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరి పాటించాలి**
**మద్యం సేవించి వాహనాలు నడుపుట నేరం**
**మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బివి ప్రసాద్**



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : 36వ జాతీయ రహదారి భద్రత ఉత్సవాల సందర్భంగా పులివెందులలోని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో క్రవారం ఇన్స్పెక్టర్ బివి ప్రసాద్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ టూ వీలర్ డ్రైవింగ్ చేయు సమయాల్లో హెల్మెట్ కు తప్పనిసరిగా ధరించాలని, ఫోర్ వీలర్ డ్రైవింగ్ చేయు సమయాల్లో సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడాలని, వాహనదారులు వారి వాహనాలకు సంబంధించిన రికార్డులు దగ్గర ఉంచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలు అరికట్టవచ్చునని ఆటో డ్రైవర్లకు స్కూల్ బస్సు డ్రైవర్లకు లారీ డ్రైవర్లకు సూచనలు సలహాలు అందిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ బస్సు లారీ ఆటో డ్రైవర్లు మరియు మోటార్ వెహికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నేత్ర వైద్యాధికారి సుధాకర్ ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థిని లకు గతంలో కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం గల వారిని గుర్తించడం జరిగింది. అలా గుర్తించబడిన దృష్టి లోపం గల విద్యార్థిని లకు శుక్రవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో బాకరాపురం పట్టణ ప్రాథమిక వైద్యాశాల వైద్యులు డాక్టర్ శాంత కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి, నేత్ర వైద్యాధికారి సుధాకర్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజుల చేతులమీదుగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దృష్టి లోపం నివారణ కొరకు ప్రతి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉంటూ, విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మేరీ మంజుల, ఆశా కార్యకర్త మేరీ పద్మజ, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కమనీయంగా వెంకటరమణుని కళ్యాణం

**బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి.వి. సుబ్బారెడ్డి**
**మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం**



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని పాత బస్టాండు సమీపంలో వెలసిన శ్రీ పద్మావతి సమేత కళ్యాణం వెంకటరమణ దేవస్థానంలో మాఘమాస బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీదేవి భూదేవి సమేత వెంకటరమణ కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ యజమాని బివి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేకు జామునే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం శ్రీదేవి భూదేవి వెంకటరమణ స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఆయన తెలిపారు. అన్నప్రసాద కార్యక్రమానికి పట్టణంలోని ప్రజలు విరివిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకుని, అన్న ప్రసాదం ఆరగించాలని ఆయన పిలుపునిచ్చారు.

# దామోదరం సంజీవయ్య ఆదర్శప్రాయుడు

**కాంగ్రెస్ దళిత పక్షపాతి – డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



వేంపల్లి, మేజర్‌న్యూస్:ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య నిరాడంబరుడు,నిజాయితీ పరుడని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి కొనియాడారు.శుక్ర వారం వేంపల్లి లో స్వర్గీయ సంజీవయ్య 104వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ సంజీవయ్య అసలు సిసలు కాంగ్రెస్ వాది అన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు గా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు.సంజీవయ్య గొప్ప పరిపాలనా దక్షుడు. రాజాజీ, ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి, నీలం సంజీవ రెడ్డి గార్ల మంత్రి వర్గాలలో రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. నెహ్రూ, శాస్త్రి, ఇందిరా గాంధీ గార్ల మంత్రి వర్గాలలో కేంద్ర మంత్రిగా పని చేశారు. 38 సంవత్సరాల అతి చిన్న వయసులో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్య మంత్రి అయ్యారు. 51 సంవత్సరాల చిన్న వయసులో స్వర్గస్తులైనప్పటికీ రాష్ట్ర,దేశ రాజకీయాలలో చెరగని ముద్ర వేశారు.

## కాంగ్రెస్ దళిత పక్షపాతి

కాంగ్రెస్ దళిత పక్షపాతి అని చెప్పేటందుకు సంజీవయ్య ఉదంతమే చక్కటి నిదర్శనం. 65 సంవత్సరాల క్రితమే దళితు డైన సంజీవయ్యను పెద్ద రాష్ట్రమైన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కు ముఖ్య మంత్రి గా చేయడమే కాకుండా, ఏ.ఐ సి.సి అధ్యక్షుని చేసింది. విద్య,ఉద్యోగాల లో,రాజకీయాలలో దళితులకు రిజర్వేషన్లు కల్పించారని తులసి రెడ్డి వివరించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, బాబు, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,వేమా రాజా,వేమయ్య,వెంకటేష్, మహబూబ్ బాషా, రవి, రమణ,నాగరాజు, మదార్, వినయ్, బద్రీనాథ్ పాల్గొన్నారు.

# దళితుల భూములు, ఆక్రమించిన అగ్ర కుల నాయకుడు పై చర్యలు తీసువాలి

**పేదల కు రక్షణ కల్పించండి**
**సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్ డిమాండ్**



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని ఎగువ తంబళ్లపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని సింగరాయపల్లె గ్రామ దళితుల భూములను దౌర్జన్యంగా ఆక్రమించు కుంటున్న నాయకుడు పై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ డిమాండ్ చేశారు సింగరాయపల్లె గ్రామ దళితులు భూములను తయారు చేసుకొని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని ఓ నాయకుడు దళితుల భూములను దౌర్జన్యం గా అక్రమించుకోవడం దుర్మార్గమైన చర్య అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.స్తానిక దళితులు కలసపాడు మండల తహశీల్దార్ కు వినతి పత్రం కూడా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకుడు నుండి పేద ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. మండలంలోని సింగరాయపల్లి సమీపంలో అయ్యవారిపల్లి పొలం లోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 1బీ లో దళిత మాదిగ కులానికి చెందిన వారికి 82,ఎకరాలు గతంలో ప్రభుత్వం పంపిణీ చేసిన .మరిచారా అని రెవిన్యూ అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా పేదలు భూములను వ్యయ ప్రయాసలకోర్చి కష్ట పడి సాగు చేసుకుంటున్న పేదల భూమిపై భూస్వాములైన అగ్రకులాల నాయకుడు దౌర్జన్యంగా ఆక్రమించు కొని పేద దళితుల పై దాడులు చేయడానికైనా పూనుకుంటారని, పేద దళితులు పట్ల వివక్షత చూపిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో.. సిపిఐ మండల సెక్రెటరీ గుడిమె సునీల్ కుమార్.. నారాయణ. భాష.. మహమ్మద్.. ఓసురి సుమన్. అబ్రహాము గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన భాగవత పఠనం



తొండూరు, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం తొండూరు గ్రామంలో రామాలయంలో ఏడు రోజులపాటు నిర్వహించిన మంత్రపుష్పం కలశ ప్రదర్శన భాగవత పఠనం భక్తిశ్రద్ధలతో కార్యక్రమం ముగిసినది. ఈ కార్యక్రమాల్లో భాగంగా భాగవత పండితులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు కార్డులను రాయలసీమ మీడియా ఇన్చార్జి యాగంటి బాల కృష్ణా రెడ్డి పంపిణీ చేసారు. ఆలాగే గుర్తిపు కార్డులు కోసం 20 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా 7 రోజులపాటు ఆల్పరం ఆన్న ప్రసాదం ఏర్పాటు చేసిన బుసుపల్లి గ్రామస్థులకు భాగవత భక్త సమాజ పాలక వర్గం వారు ధన్యవాదాలు తేలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భాగవత పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్య విద్యార్థులు సమస్యలు సమస్యలను పరిష్కరించాలి

**డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ**



జమ్మలమడుగు (ప్రొద్దుటూరు) మేజర్‌న్యూస్: పశువైద్య విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వారి సమ్మెను విరమింపజేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎద్దు.రాహుల్‌లు తెలిపారు.శుక్రవారం నాడు ప్రొద్దుటూరులోని పశువైద్య కాలేజీలో విద్యార్థులు చేస్తున్న సమ్మెకు డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ సంఘాలుగా వెళ్లి మద్దతు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా తమ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ప్రొద్దుటూరు లోని పశువైద్య విద్యార్థులు చేస్తున్న నిరవధిక సమ్మెకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నమని తెలియజేశారు.పశువైద్య విద్యార్థులు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని అలాగని ప్రభుత్వం పరిష్కరించలేని సమస్య కాదని అన్నారు. 2013లో అయితే 7000 వేల రూపాయలు స్టైఫండ్ ఇస్తున్నారో గడిచిన పన్నెండు సంవత్సరాలుగా వారికి ఏ మాత్రం పెంచకుండా ఇప్పటికీ అదే రీతిలో ఇవ్వడం ఏంటి అని అన్నారు. వెటర్నరీ డాక్టర్లు గా గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వానికి సంభందించిన పశువులకు వైద్యసేవలు అందిస్తున్నారని పౌల్ట్రీ,అగ్రికల్చర్ అనుసంధానంగా పశువైద్య విద్యార్థులు తమ సేవలో అందిస్తూ వస్తున్నారన్నారు. ఏదైతే వారు కోరుతున్నటువంటి డిమాండ్ ఎంబిబిఎస్ విద్యార్థులకు సరిపాటిగా 26 వేల స్టైఫండ్ డిమాండ్ న్యాయమైందన్నారు. ఒకవైపు ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు తమ జీతాలను లక్షల లక్షలు పెంచుకుంటూ అనేక రూపాలలో ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నది అన్నారు.కానీ బడ్జెట్లో వీరికి 6 నుండి 7 కోట్లు కేటాయిస్తే వారి సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.అయిన ప్రభుత్వం ఎందుకు ఆ వైపు ఆలోచించడం లేదన్నారు.గత పన్నెండు రోజులుగా పశువైద్య విద్యార్థులు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం వారి కోరికను పరిష్కరించకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పశువైద్య విద్యార్థుల ఏదైతే 26 వేల రూపాయలు స్టాఫ్ అండ్ అడుగుతున్నారు వారి సమస్యను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరుతున్నామని అన్నారు. లేనిపక్షంలో వారి తరఫున భవిష్యత్తు కార్యచరణ రూపొందించి డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ సంఘాలుగా మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా పోరాడుతామన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మీరే కుమార్ విశ్వనాథ్ పట్టణ నాయకులు జగదీష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియాను అక్రమంగా అమ్ముకున్న విఏఏని విధుల నుండి తొలగించాలి : సిపిఐ




బ్రహ్మంగారిమఠం, మేజర్ న్యూస్: బ్రహ్మంగారిమఠం మండలంలోని టీ చౌదరివారి పల్లె గ్రామ సచివాలయ పరిధిలో గల రైతుసేవాకెంద్రం నందు విధులు నిర్వహిస్తున్న విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ను విధులండి తొలగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బి.మఠం మండల నాయకులు పెద్దుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి చౌదరివారిపల్లి సచివాలయ పరిధిలోని రైతు సేవ కేంద్రం నందు విధులు నిర్వహిస్తున్న వి ఏ ఏ (13-02-2025)వ తేదీన ప్రభుత్వము రైతులకు సబ్సిడీ రూపంలో అందిస్తున్న యూరియాని ఊరి బయట లోడ్ దించుతుండగా గ్రామస్తులు వారిని అడ్డుకోవడం జరిగింది. అప్పుడు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఇప్పుడు ఎవరికి ఇచ్చేది లేదు. రేపు ఉదయం రైతు సేవా కేంద్రంలో అందరికీ పంచుతామని చెప్పి రైతు సేవా కేంద్రంలో నిల్వ ఉంచి రాత్రికి రాత్రే వేరే సచివాలయ పరిధిలోని గోడ్లవీడు,పలుగురాళ్లపల్లె పంచాయతీ పరిధిలోని రాజకీయ నాయకులకు వి ఏ ఏ కి అనుకూలమైన వ్యక్తులకు ఒక్కొక్కరికి 50 నుంచి 60 బస్తాలు అమ్ముకోవడం జరిగింది. బయట ఒక్క యూరియా బస్తా ధర 350 రూపాయల కాగా ప్రభుత్వము రైతులకు సబ్సిడీ రూపంలో 260 /- లకు ఇస్తుంది. దీనివలన చిన్న సన్నకారు రైతులు ఇబ్బంది పడకుండా పంటలు పండించుకుంటున్నారు రైతుల పేరుతో బుక్ చేసి లోడ్ రాగానే విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ అతని చేతివాటం ప్రదర్శించి బయట వారికి అమ్మడంతో చిన్న సన్నకారు రైతులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే మండల వ్యవసాయ అధికారి జిల్లా వ్యవసాయ అధికారులు టి చౌదరివారి పల్లె గ్రామ సచివాలయ పరిధిలోని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకొని అతని విధులనుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీగా ఆందోళన నిర్వహించి తొలగించే వరకు ఉద్యమంతో కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.

## 16న కోట గంగమ్మ 17వ వార్షికోత్సవం



కమలాపురం మేజర్న్యూస్ : కమలాపురం నగరంలోని కోటవీది, నూతన బస్టాండ్ ఆవరణలో వెలసి ఉన్న శ్రీశ్రీ కోట గంగమ్మ అమ్మవారి 17వ వార్షికోత్సవం, ఈ నెల 16వ తేదీ ఆదివారం నిర్వహించనున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 17వ వార్షికోత్సవ సందర్భంగా ప్రాతః కాల పూజలు, కుంకుమార్చనలు, అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం, మధ్యాహ్నం అన్నప్రాసద వితరణ కు తగిన అన్ని ఎర్పాట్లు నిర్వాహకులు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, మహిళలు, పిల్లలు, పెద్దలు అందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## చెత్త తొట్టిని ఏర్పాటు చేయండి



పోరుమామిళ్ల, మేజర్న్యూస్ : పోరుమామిళ్ల పంచాయతీ పరిధిలోని 14 వ వార్డు కొత్త వీధిలో ట్రాన్స్ఫార్మర్ వద్ద పంచాయతీ వారు ఏర్పాటుచేసిన కసువు తొట్టి పగిలిపోయింది. ఆ చుట్టుపక్కల వారు చెత్తాచెదారం మరియు కుళ్ళిన ఆహార పదార్థాలు ఆ తొట్టిలో వేయడం జరుగుతుంది. తొట్టి పగిలి ఉండడం వల్ల ప్లాస్టిక్ కవర్లను ఆవులు, పందులు రోడ్డుపైకి లాగి చల్లచెదురు చేసి గలీజ్ చేస్తూ ఉంటాయి. ఈ రోడ్డు మార్గాన స్కూల్ బస్సులు, ద్విచక్ర వాహనాలు, పాదాచారులు తిరుగుతూ ఉంటారు. కుళ్ళిన పదార్థాలతో చుట్టుప్రక్కల వారికి దుర్వాసన రావడం అలాగే రోగాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు అనుకుంటున్నారు. ఈ విషయంపై పంచాయతీ అధికారులు పరిశీలించి నూతన చెత్త తొట్టి ని ఏర్పాటు చేయవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య తీసుకోవాలి



వేముల, మేజర్న్యూస్: వేముల మండలం లోని స్థానిక మీదిపెంట్ల రైతు సేవా కేంద్రం ను శుక్రవారం ఉదయం మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు,అనంతరం మీదిపెంట్ల రైతు సేవా కేంద్రంలో రైతు రిజిస్ట్రీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు వేముల మండలంలో 1491 మంది రైతులు మాత్రమే రైతు రిజిస్ట్రీని నమోదు చేయడం జరిగింది అని,. రైతు రిజిస్ట్రీని నమోదు చేయుటకు ఈనెల 27వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉందన్నారు. కావున రైతు సోదరులందరూ రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి తమ విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు త్వరితగతిన రిజిస్ట్రీ చేసుకోవాలని తెలిపారు. భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి తెలిపారు. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పని చేస్తుందని తెలిపారు. అదేవిధంగా ఈపంట నమోదుకు సంబంధించి 3686 రైతులకు గాను 3347 మంది రైతులు మాత్రమే ఈ కేవైసీ చేయించుకున్నారని తెలిపారు. మిగిలిన 339 మంది రైతులు కూడా రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఈ కేవైసీ త్వరగా చేయించుకోవాలని తెలిపారు. పంట నమోదు తో పాటు ఈ కేవైసీ చేయించుకున్న రైతులకు మాత్రమే పంటల బీమా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ ఏ సంతోష్ నాయక్ ఉన్నారు.

## సర్కారీ కొలువు సాధించిన ఉపాధ్యాయురాలు



వేంపల్లి, మేజర్న్యూస్: వేంపల్లి పట్టణంలోని శ్రీనివాస ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న శ్రీలత అనే ఉపాధ్యాయురాలు ప్రభుత్వ ఉద్యోగం సాధించింది. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కు అప్లై చేయగా అందులో ప్రతిభను సాధించి ఆమె కు ఉద్యోగం దక్కించుకున్నట్లు శ్రీనివాస పాఠశాల కరస్పాండెంట్ పాలగిరి కేశవులు తెలిపారు. తమ పాఠశాలలో పనిచేస్తున్న అధ్యాపకురాలు కర్నూలు జిల్లా నంద్యాల నియోజకవర్గంలోని కోవెలకుంట్లలో ఉన్న బాలికల పాఠశాల యందు ఉద్యోగం పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఒక ప్రక్క ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు చెబుతూ తనకిష్టమైన ఉపాధ్యాయ వృత్తిలోనే ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ఆనందంగా ఉందన్నారు. కొలువు పొందిన ఉపాధ్యాయురాలు శ్రీలతను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. తనకు సహకరించిన కుటుంబ సభ్యులకు శ్రీనివాస ఉన్నత పాఠశాల యాజమాన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఆమెకు శ్రీనివాస పాఠశాల కరస్పాండెంట్ మరియు తోటి అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్ర జయప్రదం చేయండి

### గౌరవాధ్యక్షులు వెంకటేశ్వర్లు



కడప, మేజర్న్యూస్ : చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 16న నగరంలో శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు చత్రపతి శివాజీ మరాఠా సేవాసం ఘ్, ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు ఎ.వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శోభాయాత్రలకు పురస్కరించుకుని శనివారం అంబా భవాని ఆలయం నుంచి స్కూటర్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శోభాయాత్ర ఆదివారం ఉదయం ఏడు గంటలకు అంబా భవాని దేవస్థానం నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. భవానీ మాత ప్రసాదించిన ఖడ్గం శివాజీ మహారాజ్ చేత భూని విదేశీ దురాక్రమణదారులను సంహరించాలని తెలిపారు. హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించారని చెప్పారు. 390 యుద్ధాలు చేసి ఓటమి ఎరగని హైందవ వీరుడిగా చరిత్రని పేర్కొన్నారు. శోభాయాత్రలో హిందూ బంధువులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బిజెపి నాయకుల లక్ష్మీనారాయణ రెడ్డి, న్యాయవాది భారవి, సురేష్, వర్మ, లక్ష్మణరావు, శోభా భాయ్ పాల్గొన్నారు.

## వ్యర్థాలను వేరు చేయడం పై అవగాహన, పద్ధతుల ద్వారా వ్యర్థాల తొలగింపు



కలసపాడు, మేజర్న్యూస్ : మండల ప్రజా పరిషత్ ఆఫీస్ నందు సమావేశంలో ఎంపీడీవో మహబూబ్ బీ మాట్లాడుతూ వేరు వేరు చెత్త బుట్టల ద్వారా తడి, పొడి చెత్త సేకరణ మరియు హానికర వ్యర్థాలను వేరుగా సేకరించడం (గృహాల ద్వారా వివిధ రంగుల చేత్తబుట్టలను చెత్త సేకరణకు వినియోగించడం, ఉదాహరణకు: తడి కోసం ఆకుపచ్చ, పొడి కోసం నీలం మరియు ప్రమాదక వస్తువుల సేకరణకు ఎరుపు బుట్టలను ఉంచుకోవాలని డోర్ టూ డోర్ చెత్త సేకరణను మెరుగుపరచడం రవాణా భారాన్ని తగ్గించడం మిశ్రమ వ్యర్థాలను వేరుచేయడం గృహ మరియు కమ్యూనిటీ కంపోస్ట్ ప్రోత్సహించడం వనరుల పునర్వినియోగం తక్కువ విలువ కలిగిన వస్తువులను సేకరించి ఎక్కువ విలువ కలిగిన వస్తువులుగా తాయారు చేయడం. వలన చెత్తను వేరు చేయు ప్రక్రియను ప్రజలకు ప్రత్యక్షంగా వేరుచేసి చూపడం. వివిధ కార్యక్రమాల ద్వారా ప్రచారాలను నిర్వహించలని వ్యర్థాల సేకరణపై నైపుణ్యాలను మెరుగు వరుచుకోవడం మరియు సేకరించిన వ్యర్థాలను 3 పద్ధతుల ద్వారా సేకరణ మరియు రవాణా చేయడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈ ఓపిఆర్డి ఎంపీపీ, సర్పంచ్లులు పంచాయతీ కార్యదర్శులు, మండల లెవెల్ అధికారులకు మరియు మండల ఇంజనీరింగ్ అధికారి పాల్గొన్నారు.

## వృద్ధుడిని అక్కున చేర్చుకున్న చైతన్య సర్వీస్ సొసైటీ

– ప్రత్యేక శ్రద్ధతీసుకున్న హెల్పింగ్ మైండ్స్ అబూబక్కర్ సిద్ధిఖ్

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** హృదయాలను కలచివేసే ఘటన మదనపల్లిలో వయసు మళ్ళి,మాట్లాడే పరిస్థితుల్లో లేని వృద్ధుడిని కాళ్ళ,చేతులు కట్టేసి ఓ షెడ్డులో నిస్సహాయత స్థితి నుండి మదనపల్లి ప్రభుత్వ చేర్పించి అతని ఆరోగ్య పరిస్థితి డాక్టర్లు ద్వారా తెలుసుకొని చైతన్య సర్వీస్ సొసైటీ ఆనంద నిలయం చెంతన వృద్ధుడిని హెల్పింగ్ మైండ్స్ బృందం చేర్పించింది.ఈ సందర్భంగా చైతన్య సర్వీస్ సొసైటీ జనరల్ సెక్రటరీ ఏ.కవిత రాణి మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధుడికి తమ సంస్థ సేవలు అందిస్తామని,వారు కుటుంబ సభ్యులు ఎవరైనా గుర్తించి ముందుకు రావాలని కోరారు.హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ అతని ఆరోగ్య పరిస్థితి బాగుందని,ఇక అతనిఆశ్రయంకోసంచైతన్యసర్వీస్‌సొసైటీ ఆనంద నిలయంలో ఉంచాలని అడగ్గానేస్పందించినఆశ్రమనిర్వాహకులకుకృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోచైతన్యసర్వీస్‌సొసైటీవ్యవస్థాపకులుఎం.పి.ఆనందన్, హెల్పింగ్‌మైండ్స్‌సంస్థసభ్యులుకిరణ్,చైతు,చరణ్,చింటూ,సికిందర్ పాల్గొన్నారు..




## శివపురం పంచాయతీలో వీధిదీపాలు ఏర్పాటు

– సర్పంచ్ గంగులమ్మ ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధి

**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం,పెద్దమండ్యం మండలం,శివపురం గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ ఎన్.గంగులమ్మ ఆధ్వర్యంలో వీధిదీపాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం సర్పంచ్ గంగులమ్మ మాట్లాడుతూ రాత్రి సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా కొత్త వీధిలైట్లు ఏర్పాటు చేసి,వెలగని వీధి లైట్లకు మరమ్మతులు చేయడం జరిగిందన్నారు.పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని,ముఖ్యంగా సిసి రోడ్లు,డ్రైనేజీలు,వీధి దీపాలు వంటిసమస్యలనుపరిష్కరిస్తున్నామన్నారు.ఇకఎమ్మెల్యేపెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిసహకారంతోపంచాయతీని అన్నివిధాల అభివృద్ధి చేశామని ఆమె వెల్లడించారు.పంచాయతీలో వీధిలైట్లు అమర్చడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,వైసీపీ గ్రామఅధ్యక్షుడు నరసింహులు,లైన్ మెన్ సాగర్‌ప్రజలు పాల్గొన్నారు.





## పుల్వామా ఘటనలో అమరులైన జవాన్ల త్యాగం చిరస్థాయిగా నిలుస్తుంది

– ఘననివాళులర్పించిన బీజేపీ నాయకులు




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన జవాన్లకు మదనపల్లె పట్టణం,బెంగుళూరు బస్టాండ్ నందు బీజేపీ పట్టణ అధ్యక్షులు బర్నేపల్లె రవికుమార్ ఆధ్వర్యంలో ఘననివాళులర్పించారు.ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు అమరులైన వీరులకు నివాళులర్పిస్తున్నామన్నారుసైనికులు సేవలు,త్యాగం ఎప్పటికీ గుర్తుండిపోతా యన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో ఉగ్రదాడి జరిగి నేటికి ఐదేళ్లు పూర్తయ్యాయన్నారు.కాగా పుల్వామా ఉగ్రదాడి 2019,ఫిబ్రవరి 14న జరిగిందని,భారతదేశంపై జరిగిన భారీ తీవ్రవాద దాడుల్లో ఇది కూడా ఒకటి అని,ఈ రోజున దేశచరిత్రలో చీకటి రోజుగా ఆయన అభివర్ణించారు.ఉగ్రవాదులు 200 కిలోల పేలుడు పదార్థాలతో కూడిన వాహనంతో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేసిన దాడిలో40మంది సీఆర్పీఎఫ్ జవానులు వీరమరణం పొందగా,మరో 35 మంది తీవ్రంగా గాయపడ్డారని అత్యంత బాధాకరమన్నారు.ఒక దేశం ప్రశాంతంగా ఉండాలంటే జై జవాన్,జైకిసాన్ అన్న నినాదం నిజం కావాలని,ఆ దిశగా ఆలోచించే మోడీ ప్రభుత్వంలోనే ఈ దేశం సుభిక్షంగా, సురక్షితంగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాజంపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి,బిజెపి సీనియర్ నాయకులు కృష్ణయ్యవర్మ,పూలనాగరాజు,భువనేశ్వరి సత్య, శ్రీరాములు,కోసూరిభవాని,నాగరాజు ఆర్ఎంపి, శబరినాథ్, కొండయ్య, శ్రీకాంత్, లోకేష్, నరేష్ కుమార్ రెడ్డి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుల్వామా అమరవీరులకు మిట్స్‌లో కొవ్వొత్తుల నివాళి

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు నేషనల్ క్యాడెట్స్ కాప్స్ (ఎన్.సి.సి) వారు శుక్రవారం "బ్లాక్ డే"ను నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల పి.జి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కల్పనా మాట్లాడుతూ మనదేశంలో భారతీయ సైనికులపై జరిగిన పుల్వామా దాడికి నిరసనగా ఈ బ్లాక్ డేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.2019 ఫిబ్రవరి 14న జమ్ముశ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద లేథిపురా (అవంతిపురా సమీపంలో)లో కారుతో ఆత్మాహుతి





బాంబు దాడి జరిగింది.ఈ దాడి కారణంగా 40 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) సైనికులు,ఒక ఉగ్రవాది మరణించారు.ఈ దాడులకు నిరసనగా భారత ప్రభుత్వం పుల్వామా దాడిలో చిరస్మరణీయులైన భారతీయ సైనికుల ఆత్మశాంతి కోసం ఈ బ్లాక్ డేను నిర్వహిస్తునట్లుగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు ఎన్.సి.సి క్యాడెట్స్ సైనికుల ఆత్మశాంతి కోసం 2 నిమిషాలపాటు మౌనం కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి లెఫ్టినెంట్ డాక్టర్ నవీన్ కుమార్, శరవణముత్తు, అధ్యాపకులు,ఎన్.సి.సి క్యాడెట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## దళితులపైన బీసీలపైన పి ఆదినారాయణ రెడ్డి దౌర్జన్యాలని ఖండిస్తున్నాము

ఇతనిని వెంటనే అరెస్టు చేసి దళితులను బీసీలను కాపాడాలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు డిమాండ్



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజకవర్గంలో గోరంట్ల పల్లి గ్రామం అంబువారిపల్లి విలేజ్ నందు నివాసముంటున్న ఎస్ రమేష్ పైన ఈ ఆదినారాయణ రెడ్డి అతని అనుచరులు ప్రతిరోజు దౌర్జన్యాలు చేస్తూ అతనిని వెంటాడుతున్నారు కావున స్థానిక ఎమ్మార్వో అదేవిధంగా ఎస్ఐ చొరవ తీసుకొని ఆదినారాయణ రెడ్డి పైన క్రిమినల్ కేసు నమోదు చేసి దళితులను బీసీలను కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహులు డిమాండ్ చేశారు.ఈసందర్భంగా శుక్రవారం కె.వి.పల్లి మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూకే .గురునాథం అనే దళితుడు 25 రోజు ల మునుపు మిట్టపైన తన మేకలను మేపుకుంటూ ఉంటే అతనిపైన దౌర్జన్యం చేసి ఆదినారాయణ రెడ్డి అతని మేకలను చంపడం జరిగినది. దీనిని చూసిన ఎస్ రమేష్ మనసు చలించి ఈ దౌర్జన్యాన్ని వ్యతిరేకించి గురునాథంతోపాటు పోలీస్ స్టేషన్కు వెళ్లి ఆదినారాయణ రెడ్డి పైన కేసు పెట్టడం జరిగినది .అప్పటినుంచి కక్ష కట్టిన ఆదినారాయణ రెడ్డి అతని అనుచరులు ఎస్ రమేష్ పైన అతని కుటుంబ సభ్యుల పైన ప్రతిరోజు దౌర్జన్యాలు చేస్తూ వారిని గ్రామంలో బతకనీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అదేవిధంగా వారి పొలాలకు పోయే దారిని అడ్డగించి కంచెను నాటడం జరిగినది. ఈ విషయమై స్థానిక తాసిల్దార్‌ని ఎస్ఐని కలిసి కంప్లైంట్ ఇచ్చి తన కాపాడమని రమేష్ కోరడం జరిగినది. ఈ విషయమై అధికారులు సీరియస్గా తీసుకొని స్పందించడంలో జాగు చేయడం వల్ల ఆదినారాయణ రెడ్డి అతని అనుచరులు దౌర్జన్యం మరింతగా పెరుగుతున్నది కావున ఇప్పటికైనా స్థానిక తహసిల్దార్ ఎస్ఐ చిన్న రెడ్డప్పచొరవ తీసుకొని రమేష్ కుటుంబాన్ని కాపాడాలని సిపిఐ పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాము ఆట్లు లేని యూనియన్ యెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయవలసి ఉంటుందని హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ , చేతివృత్తుల దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ బాబు సహాయ కార్యదర్శి నరసింహులు,మండల కార్యదర్శి శ్రీనివాసులు, ఆనంద, సుధాకర్, మహేశ్వరయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పీలేరు మైనారిటీ రుణాల కింద 86 యూనిట్లు మంజూరు

– ఎంపీడీవో శివశంకర్



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు మండలంలోని మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి నిమిత్తం 86 యూనిట్లు రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ మంజూరు చేసిందని మండల అభివృద్ధి అధికారి శివశంకర్ శుక్రవారం తెలిపారు. ఇందులో లక్ష నుండి 5 లక్షల వరకు రుణాలు పొందే అవకాశం కల్పించింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 14 యూనిట్లు మంజూరు చేసింది. ఇందులో 10 యూనిట్లు లక్షల వరకు ,రెండు లక్షల వరకు రెండు యూనిట్లు, ఐదు లక్షల వరకు రెండు యూనిట్లు తలపల సప్తగిరి గ్రామీణ బ్యాంకు 13 యూనిట్లు. ఇందులో లక్ష వరకు పది, రెండు లక్షల వరకు రెండు, ఐదు లక్షల వరకు ఒకటి ఇండియన్ బ్యాంకుకు 8 యూనిట్లు ఇందులో లక్ష వరకు ఆరు యూనిట్లు , రెండు లక్షల వరకు ఒక యూనిటు, 5 లక్షల వరకు ఒక యూనిట్ , స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 13 యూనిట్లు ఇందులో లక్ష వరకు పది యూనిట్లు, రెండులక్షల వరకు రెండు యూనిట్లు, 5 లక్షల వరకు ఒక యూనిట్, చిత్తూరు రోడ్డు లోన దొడ్డిపల్లి సప్తగిరి గ్రామీణ బ్యాంకు 12 యూనిట్లు ఇందులో లక్ష వరకు 10 యూనిట్లు, రెండులక్షల వరకు రెండు యూనిట్లు, పీలేరు లోని సప్తగిరి సప్తగిరి గ్రామీణ బ్యాంకుకు 13 యూనిట్లు ఇందులో లక్ష వరకు పది యూనిట్లు రెండు లక్షల వరకు రెండు, ఐదు లక్షల వరకు ఒకటి బ్యాంక్ ఆఫ్ బరోడా కు 13 యూనిట్లు ఇందులో లక్ష వరకు పది యూనిట్లు రెండు లక్షల వరకు రెండు, 5 లక్షల వరకు ఒకటి మంజూరు చేసింది. ఇదే కాకుండా పీలేరు సప్తగిరి గ్రామీణ బ్యాంకుకు ఇంటర్ ప్రెన్యూర్ పథకం కింద 5 లక్షలకు ఒక యూనిట్ మంజూరు చేసింది. చిల్లర దుకాణం నడుపుకునుటకు హోటల్లు బట్టల దుకాణాలు శీతల పానీయాలు కూరగాయల వ్యాపారస్తులు సెల్ఫోన్ దుకాణాలకు తోపుడు బడ్లు పై చేసుకుని చిరు వ్యాపారులకు దారిద్రకు రేకు దిగువున ఉన్న వారికి 50 శాతం సబ్సిడీతో రుణాలు ఇచ్చుటకు 2024 25 సంవత్సరానికి కార్పొరేషన్ మంజూరు చేసిందని ఎంపీడీవో శివశంకర్ తెలిపారు.